# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 114 ఎడిటర్ : మార్పు సాయి కుమార్ పేజిలు : 8, వెల రూ. 5, శుక్రవారం - 02 - ఆగస్టు - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948




## తెలంగాణలో రెండురోజులు భారీ వానలు..

- రాగల మూడురోజులు స్థిరమైన ఉపరితల గాలులు
- రెండురోజుల పాటు భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం

తెలంగాణలో మరో రెండురోజుల పాటు భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. రాగల మూడురోజులు స్థిరమైన ఉపరితల గాలులు గంటకు 30 నుంచి

2లో



## శ్రీశైలం డ్యామ్‌కు భారీగా వరద..

ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద భారీగా పెరుగుతున్నది. ప్రస్తుతం ప్రాజెక్టు పది గేట్లను 15 అడుగుల వరకు ఎత్తి 3,76,670 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు వదులుతున్నారు.

# కాయ...రాజా...కాయ్...

- పశ్చిమ కేంద్రం భీమవరంలో పేకాట జోరు...!
- నోటీసులతో సరిపెడుతున్న పోలీసులు....!
- నిత్యం కోట్ల రూపాయలలో పేకాట జూదం...?
- ఎవరి వాటా ఎంత...?
- చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు జూదాన్ని సమర్థిస్తారా...

జనం రిపోర్టర్ భీమవరం, ఏ మాటకు ఆ మాట చెప్పుకోవాలి, గత వైసిపి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా జూదాలకు అవకాశం లేకుండా పేకాట క్లబ్ లను



2లో






మూసివేయించింది. ఆనాడు కొంతమంది మంత్రులు, ఎమ్మెల్యేలు క్లబ్ లను తెరిపించాలని ప్రయత్నం చేసినప్పటికీ ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రం అందుకు ఒప్పుకోలేదు. చివరకు సొంత పార్టీ కి చెందినవారు పేకాటలో పోలీసులకు దొరికినా మంత్రులు, ఎమ్మెల్యేలు చెప్పినా సరే సెబ్ అధికారులు వదిలిపెట్టేవారు కాదు. అయితే నేడు ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతో మూసిన క్లబ్ లు తెరుచుకున్నాయి. ముఖ్యంగా పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం భీమవరం లో కాస్మో పాలిటన్ ,యూత్ క్లబ్ లలో జోరుగా పేకాటలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. అయితే రెండవ పట్టణ పోలీసులు కేవలం ఈ రెండు క్లబ్ లకు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారు. ముఖ్యంగా అధికార పార్టీ రాజకీయ ఒత్తిళ్ల కారణంగానే పోలీసులు పేకాట క్లబ్బుల వైపు కన్నెత్తి చూడటం లేదని ప్రచారం కూడా ప్రజల్లో పెద్ద ఎత్తున జరుగుతుంది. అయితే గత పది రోజులుగా నిత్యం ఈ రెండు క్లబ్ లలో పేకాట జోరుగా జరుగుతుండగా ఎవరి వాటా ఎంత అనేదానిపై చర్చలు కూడా జరగడం విశేషమనే చెప్పాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు గాని,

# గుండుమల గ్రామంలో కలియతిరిగిన సీఎం చంద్రబాబు

- గత ప్రభుత్వం పట్టు రైతులను ఎంత మాత్రం ఆదుకోలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.
- 'ఏమమ్మా బాగున్నారా' అంటూ మహిళలను ఆప్యాయంగా పలకరించారు.
- గుండుమల గ్రామంలో లబ్దిదారులకు ఆయన పింఛన్లు పంపిణీ చేశారు.
- హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఘనస్వాగతం పలికారు.



2లో

మడకశిర: 'ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం'లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీ సత్యసాయి జిల్లాలోని మడకశిర నియోజకవర్గంలో ఉన్న గుండుమల గ్రామానికి చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఘనస్వాగతం పలికారు. గుండుమల గ్రామంలో లబ్దిదారులకు ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. గుండుమల గ్రామానికి చెందిన రామన్నకు ముఖ్యమంత్రి పెన్షన్ పంపిణీ చేశారు. రామన్న కుటుంబ సభ్యులతో ఆయన ముచ్చటించారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమం కోసం వెళ్లిన సీఎం చంద్రబాబు గుండుమల గ్రామమంతా కలియతిరిగారు. 'ఏమమ్మా బాగున్నారా' అంటూ మహిళలను ఆప్యాయంగా



పలకరించారు. మల్బరీ రైతు రంగనాథ్ తోటతో పాటు మల్బరీ పంటను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రబాబుతో మాట్లాడిన రైతు రంగనాథ్.. పట్టు రైతులను ఆదుకోవాలని సీఎంని కోరారు. ప్రోత్సాహకాలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వం పట్టు రైతులను

# పెన్షన్ల పంపిణీపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరుగుతోంది.
- పింఛన్ల పంపిణీ విజయవంతంగా సాగడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు.
- రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పాలన ప్రారంభమయ్యాక పెంచిన సామాజిక పింఛన్లను రెండో నెలలోనూ విజయవంతం
- 64 లక్షల మందికిపైగా లబ్ధిదారులకు రూ.2737.4 కోట్ల మొత్తాన్ని ఇవాళ



2

పేదల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూపొందించిన పెన్షన్ల

అమరావతి: ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరుగుతోంది. పంపిణీ దాదాపు పూర్తి కావొచ్చింది. పింఛన్ల పంపిణీ విజయవంతంగా సాగడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పాలన ప్రారంభమయ్యాక పెంచిన సామాజిక పింఛన్లను రెండో నెలలోనూ విజయవంతంగా లబ్ధిదారులకు ఇంటి దగ్గరే పంపిణీ చేశామని అన్నారు. 64 లక్షల మందికిపైగా లబ్ధిదారులకు రూ.2737.4 కోట్ల మొత్తాన్ని ఇవాళ (గురువారం) ఉదయం నుంచి ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందించారని చెప్పారు. పేదల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి

# ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీం కోర్టు సంచలన తీర్పు

- ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ స్వాగతిస్తోంది
- ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు చేసిన పోరాట విజయమిదని చెప్పారు.



2

హైదరాబాద్: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ స్వాగతిస్తోందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు చేసిన పోరాట విజయమిదని చెప్పారు. మొదటి నుంచి ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ చిత్తశుద్ధితో కృషి చేసిందని తెలిపారు. ఈ అంశంపై మిగతా రాజకీయ పార్టీలన్ని ఓట్ల రాజకీయం చేశాయని కేటీఆర్ గుర్తు చేశారు. ఒకే పార్టీలో వర్గీకరణకు మద్దతుగా ఒక వర్గం.. వ్యతిరేకంగా ఓ వర్గం వాదనలు వినిపిస్తూ ఎస్సీలను మోసం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మాత్రమే ఎస్సీ వర్గీకరణలో మిగతా పార్టీల మాదిరిగా ఒకే పార్టీలో మేము రెండు వాదనలు వినిపించ లేదన్నారు. ఒక్క కేసీఆర్ గారు మాత్రమే ఈ అంశాన్ని రాజకీయకోణంలో కాకుండా సామాజిక న్యాయ కోణంలో ఆలోచించారన్నారు. తెలంగాణ డిమాండ్ ఎంత న్యాయమైనదో.. ఎస్సీ వర్గీకరణ కూడా అంతే న్యాయమైన డిమాండ్ అని కేసీఆర్ గారు భావించారని చెప్పారు. అందుకే రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేసిన సంగతిని గుర్తు చేశారు. స్వయంగా సీఎం హోదా లో కేసీఆర్ గారు ఢిల్లీ వెళ్లి ప్రధాని మోడీకి ఎస్సీ వర్గీకరణ

# రేవంత్ మనసులో ఏముంది.?

- అసెంబ్లీలో జరిగిన పరిణామాలపై మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి సమయం,
- సీఎం టార్గెట్ చేశారా అనే ఆసక్తికర చర్చ కూడా నడుస్తోంది.
- అసెంబ్లీకి రాకుండా కాలయాపన చేస్తున్న కెసీఆర్‌ని

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేలను ఒక్కొక్కరిగా లాగేసుకుంటున్నారు.అయితే ఇప్పుడు ఆయన కేసిఆర్‌ను టార్గెట్ చేసినట్లుగా కనిపిస్తోంది. అసెంబ్లీలో జరిగిన పరిణామాలపై మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి సమయం, సందర్భాన్ని బట్టి కొంత మందిపై అనర్హతా వేటు కూడా పడుతుందని చెప్పారు. రేవంత్ వ్యూహాత్మకంగా ఈ మాట చెప్పారని ఎవరికైనా అర్థమవుతుంది. ఎందుకంటే..సీఎం ఆఫ్ ది రికార్డు చెప్పారు కానీ ఈ విషయం అందరికీ చేరేలా చెప్పారు. తన దగ్గర ఆ అస్త్రం కూడా ఉందన్న సంకేతాలు పంపారు.ఇంతకీ అనర్హత వేటు ఎవరిపై ఉంటుంది అనేది ఇప్పుడు తెలంగాణలో హాట్ టాపిక్‌గా మారింది. గతంలో కూడా పలువురిపై అనర్హత వేటు వేసిన సందర్భాలు ఉన్నాయి. శాసనమండలి చైర్మన్ గా ఉన్న స్వామిగౌడ్ పై దాడి



2

చేశారన్న కారణంతో కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్ కుమార్‌లపై అప్పటి స్పీకర్ అనర్హతా వేటు వేశారు. ఇందు కోసం పెద్ద డ్రామా నడిపారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. అలాంటి డ్రామాలు నడిపి తాను కూడా అనర్హతా వేటు వేయించగలనని రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యలతో సంకేతాలు పంపారని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే రేవంత్ మనసులో టార్గెట్ ఉందని ఆ టార్గెట్ లో ఉన్న వారు ఎవరా అని కాంగ్రెస్ వర్గాలు కూడా ఆసక్తిగా చర్చించుకుంటున్నాయి. బీఆర్ఎస్‌కి చెందినవారిపైనే టార్గెట్ ఉంటుందనే మరికొందరి వాదన. అసెంబ్లీకి రాకుండా కాలయాపన చేస్తున్న కెసీఆర్‌ని సీఎం టార్గెట్ చేశారా అనే ఆసక్తికర చర్చ కూడా నడుస్తోంది. ఇప్పటికే ఎమ్మెల్యేలను లాక్కుంటూ బీఆర్ఎస్ అధినేతకు నిద్ర లేకుండా చేస్తున్న రేవంత్

# కర్నూలు లో మట్కా జూదం 'ఓపెన్', జీవితం 'క్లోజ్'

- చితికిపోతున్న పేదల బతుకులు
- జిల్లాలో ప్రతి రోజు లక్షల్లో దందా
- జిల్లాలో చాపకింద నీరులా మట్కా జోరు
- మట్కా మహమ్మారి పేదల బతుకుల్ని చిద్రం
- ఓపెనింగ్ ఊరుకో నివ్వదు... క్లోజింగ్ నిద్ర పోనివ్వదు.




2లో

జనం రిపోర్టర్ కర్నూలు జిల్లా ప్రత్యేక ప్రతినిధి కర్నూలు జిల్లాలో చాపకింద నీరులా మట్కా జోరుగా నడుస్తోంది. మట్కా మహమ్మారి పేదల బతుకుల్ని చిద్రం చేస్తోంది. మట్కా రోజురోజుకు క్రమంగా ఎక్కువ వుతోంది. పెరిగి న సాంకేతికతను సైతం జూదరులు వినియోగించుకుంటున్నారు. ఇంటర్ నెట్‌లోనూ మట్కా ఆడుతున్నారు. ప్రధానంగా కర్నూలు జిల్లాలోని ఆదోని ,ఎమ్మిగనూరు , పత్తికొండ , నియోజకవర్గల తో పాటు దేవనకొండ ,ఆస్పరి , ఆలూరు , చిప్పగిరి , హొలగుంద, సి.బెళగల్ ,కల్లూరు , కోసిగి ,కౌతాలం , పంచాయతీల్లో సైతం మాట్కా నడుస్తోంది. ఇందుకు ప్రత్యేకమైన ఏజంట్లు సైతం ఉంటున్నారు. రోజంతా కష్టపడి సంపాదిం చిన కూలీ డబ్బులంతా మట్కా నంబర్ల ఆటలో పొగొట్టుకుంటున్న కుటుంబాలు వందల్లో ఉంటున్నాయి. మహారాష్ట్రలోని ముంబాయి,

# శ్రీశైలం డ్యామ్‌కు భారీగా వరద..

(మొదటి పేజీ తరువాయి..)

శ్రీశైలం : ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద భారీగా పెరుగుతున్నది. గంట గంటకు వరద ఉధృతి మరింత పెరుగుతూ వస్తున్నది. ప్రస్తుతం ప్రాజెక్టు పది గేట్లను 15 అడుగుల వరకు ఎత్తి 3,76,670 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు వదులుతున్నారు. దాంతో వరద నాగార్జున సాగర్ వైపు వెళ్తున్నది. జూరాలా, సుంకేశుల జలాశయాల నుంచి డ్యామ్‌కు ఇన్‌ఫ్లో కొనసాగుతున్నది. శ్రీశైలం జలాశయానికి ప్రస్తుతం 3,95,162 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. అవుట్ ఫ్లో 4,36,902 క్యూసెక్కులుగా నమోదైంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 884.40 అడుగులుగా ఉన్నది. జలాశయం పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 215.807 టీఎంసీలు.. ప్రస్తుతం జలాశయంలో 212.4385 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. కుడి, ఎడమగట్టులోని జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో కరెంటు ఉత్పత్తి కొనసాగుతున్నది. మరో వైపు ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో శ్రీశైలం పరిసరాలన్నీ పర్యాటకులతో కిక్కిరిసిపోతున్నాయి. డ్యామ్ అందాలను చూసేందుకు పర్యాటకులు భారీగా తరలివస్తున్నారు. దాంతో ఘాట్ రోడ్లన్నీ వాహనాలతో నిండిపోయాయి.

# తెలంగాణలో రెండురోజులు భారీ వానలు..

(మొదటి పేజీ తరువాయి..)

40 కిలోమీటర్ల వేగంతో పలు జిల్లాల్లో వీస్తాయని పేర్కొంది. అలాగే, గురువారం నుంచి శుక్రవారం వరకు జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, మహబూబాబాద్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని పేర్కొంది. శుక్రవారం నుంచి శనివారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో నిజామాబాద్, జగిత్యాల్య, ఆదిలాబాద్, వనపర్తి, సిరిసిల్ల, సూర్యాపేట, ములుగుతో పాటు పలు జిల్లాల్లో మోస్తరు వర్షాపాతం నమోదైందని టీజీ డీపీఎస్ వివరించింది.

# కాయ్...రాజా...కాయ్...

(మొదటి పేజీ తరువాయి..)

జనసేన అధినేత, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు గాని ఈ జూదాలను సమర్ధరించరనే విషయం ప్రజలకు తెలిసిందే. కాని ఎవరి అండతో పేకాట క్లబ్ లు వెలిసాయి అనే విషయం పక్కన పెడితే గత ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా మూసిన పేకాట క్లబ్బులు నేడు తెరుచుకోగా ప్రజలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏ విధంగా సమాధానం చెబుతుందో వేచి చూడాల్సి ఉంది. మరో ప్రక్క జిల్లా స్థాయి అధికారులు ఉండే జిల్లా కేంద్రం భీమవరంలోనే ఈ విధంగా పేకాట క్లబ్ లు నడుస్తుంటే జిల్లాలో మిగిలిన చోట్ల ఏవిధంగా జూదాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయనే దానిపై ప్రజలు చర్చించుకుంటున్నారు. కాగా భీమవరంలో జరుగుతున్న పేకాట జూదంపై స్థానిక టిడిపి, జనసేన నాయకులు అటు చంద్రబాబుకు, ఇటు పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు చేయనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే ఇందులో మరో ట్విస్ట్ ఏమిటంటే క్లబ్బులపై వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని స్థానికంగా కొంతమంది ప్రజాప్రతినిధులకు, పోలీస్ ఉన్నతాధికారులకు వాటాలు ఇవ్వాల్సి ఉందని ఓ క్లబ్ నిర్వాహకుడు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నట్లు సమాచారం.

# ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీం కోర్టు సంచలన తీర్పు

(మొదటి పేజీ తరువాయి..)

చేయాలంటూ లేఖ ఇచ్చారన్నారు. ఎస్సీ వర్గీకరణ నా బాధ్యత అని కూడా కేసీఆర్ గారు చెప్పిన విషయాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. అంతేకాకుండా ఎస్సీ వర్గీకరణకు సంబంధించి రాష్ట్రాలకే అధికారం ఇవ్వాలని కూడా కేసీఆర్ గారు గతంలో కోరారన్నారు. ఇప్పుడు గౌరవ సుప్రీంకోర్టు కూడా ఇదే అంశాన్ని స్పష్టం చేసిందని చెప్పారు. ఎస్సీ లకు సంబంధించిన ఉప కులాల జనాభా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంటుంది. దానికి అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పించటం శుభపరిణామన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వర్గీకరణ ప్రక్రియ ను ప్రారంభించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ తరపున ప్రభుత్వానికి మా సహకారం ఉంటుందన్నారు.

# రేవంత్ మనసులో ఏముంది.?

(మొదటి పేజీ తరువాయి..)

మరింతగా ఆ పార్టీని ఇబ్బందులకు గురి చేయాలని అనుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉండగా తనను ఎన్నివిధాలుగా ఇబ్బందులకు గురిచేశారో గుర్తుచేసుకుంటున్న రేవంత్ అంతకంతకూ దెబ్బతీయాలని కంకణం కట్టుకున్నారని తెలుస్తోంది. ఇందులో భాగంగానే ప్రతిపక్ష బీఆర్ఎస్‌ను దెబ్బకొడుతున్నారు. ఇప్పుడు అనర్హత పేరుతో కీలక నేతపై వేటు వేస్తే దెబ్బకు దెబ్బ తీసినట్లు ఉంటుందని రేవంత్ భావిస్తున్నారు. అసెంబ్లీకి హాజరు కాని కేసీఆర్ పై అనర్హతా వేటు వేయించడానికి నిబంధనలు అనుకూలంగా ఉన్నాయని పరోక్షంగా సంకేతాలు పంపిస్తున్నారు రేవంత్. అదే సమయంలో అసెంబ్లీలో అనుచిత ప్రవర్తన దగ్గర నుంచి ఏదో ఓ కారణం చూపి స్పీకర్ తో అనర్హతా వేటు వేయిస్తే గులాబి పార్టీని కాంగ్రెస్‌లో కలిపేలా దారికి తెచ్చుకోవచ్చని ఆ విధంగా అధినేత్రి సోనియాగాంధీని ప్రసన్నం చేసుకోవచ్చని రేవంత్ ప్లాన్ చేస్తున్నట్లు విశ్లేషకులు అంటున్నారు. తెలంగాణ రాజకీయాల్లో ఏమి జరుగబోతోందో చూడాలి మరి.

# గుండుమల గ్రామంలో కలియతిరిగిన సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి..)



ఎంత మాత్రం ఆదుకోలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం మొత్తం కంపు కంపు చేశారంటూ మండిపడ్డారు. పట్టు రైతులను ఆదుకునేలా అన్ని చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు హామీ ఇచ్చారు.

### కృష్ణమ్మకు జలహారతి

అంతకుముందు శ్రీశైలం జలాశయం వద్ద కృష్ణమ్మకు ముఖ్యమంత్రి చంద్రబాబు జలహారతి ఇచ్చారు. "ప్రాణికోటి జీవనాధారమైన జలాలను ఇచ్చే నదులని దేవతలుగా భావించి పూజించే సంస్కృతి మనది. నిండుకుండలా ఉన్న శ్రీశైలం జలాశయం వద్ద కృష్ణమ్మకు జలహారతిని ఇవ్వడం ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని ఇచ్చింది. సమృద్ధిగా కురుస్తున్న వర్షాలు రైతుల కళ్ళలో ఆనందం నింపుతున్నాయి. ఇది రాష్ట్రానికి శుభసూచకం" అంటూ సోషల్ మీడియా వేదికగా చంద్రబాబు స్పందించారు. ఈ సందర్భంగా నీటి వినియోగదారు సంఘాలతో చంద్రబాబు ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని ఆనాడు కన్నీళ్లతో చెప్పా...



న్యూఢిల్లీ, ఆగస్టు 1: ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ స్పందించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడుతూ... గతంలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు చేసిన ఎస్సీ వర్గీకరణపై ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఇప్పుడు అది ఏపీలో అమలు అవుతుందన్నారు. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందన్న నమ్మకం తమకు ఉందని తెలిపారు. నాటి సందర్భంలో సీఎంగా ఎస్సీ వర్గీకరణను చంద్రబాబు నాయుడు అమలు చేశారని గుర్తుచేశారు.. సుప్రీంకోర్టు న్యాయం వైపు తీర్పు చెప్పిందని.. ధర్మమే గెలిచిందన్నారు. అధర్మం తాత్కాలికంగా గెలిచినా ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని ఆనాడు కన్నీళ్లతో ఇక్కడి నుంచి వెళ్లిపోయామని అన్నారు. ఈ విజయం కోసం 30 ఏళ్లు తపనతో కూడిన పోరాటం చేసామన్నారు. ఈ 30 ఏళ్ల పోరాటంలో అమరులయిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బిడ్డలకు ఈ విజయం అంకితం చేస్తున్నామన్నారు. ఉద్యమాన్ని దెబ్బతీసే కుట్రలు జరిగాయని.. కొంతమంది వెన్నుపోటు పొడిచారన్నారు. సమాజం యావత్తు మాదిగల వైపు నిలబడిందన్నారు. ఎన్నో రాజకీయ పార్టీలు, వ్యక్తులు తమ వైపు నిలబడ్డారన్నారు.

# పెన్షన్ల పంపిణీపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

(మొదటి పేజీ తరువాయి..)

చంద్రబాబు నాయుడు రూపొందించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రజలకు చేరువైందని వ్యాఖ్యానించారు. అందరూ హర్షించేలా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రికి మనస్ఫూర్తిగా అభినందనలు అని అన్నారు. గత పాలకులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అతలాకుతలం చేసినా సంక్షేమ పథకాల అమలుకి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియాకు ఆయన స్పందించారు.

### స్వప్నిల్ కుశాలెకు అభినందనలు

పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన షూటర్ స్విప్నల్ కుశాలెకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. "మన దేశానికి మరో పతకం దక్కడం సంతోషాన్ని కలిగించింది. 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్ విభాగంలో కాంస్యం సాధించిన యువ షూటర్ స్వప్నిల్ కుశాలెకు హృదయపూర్వక అభినందనలు. ఈ ఒలింపిక్స్ లో మన క్రీడాకారులు మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను" అంటూ సోషల్ మీడియా వేదికగా స్పందించారు.



### పెన్షన్ పంపిణీ మంత్రి లోకేశ్ హర్షం

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా వేకువజామునే మొదలైంది. ఎమ్మెల్యేలు, అధికారులు లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. విజయవంతంగా పెన్షన్ల పంపిణీపై విద్యా, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఒకటో తేదీన తెల్లవారి 6 గంటలకే పెంచిన పింఛను రూ.4000 ఇంటి వద్దే అందుకున్న అవ్వాతాతల మోముల్లో చిరునవ్వులే తమ కూటమి ప్రభుత్వానికి దీవెనలు అని అన్నారు. పింఛన్లు అందుకున్న ఒంటరి మహిళలు, దివ్యాంగులు చెబుతున్న కృతజ్ఞతలే తమకు ఆశీస్సులు అని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుకున్న లక్షలాదిమంది వ్యక్తం చేసిన ఆనందమే కూటమి ప్రభుత్వానికి అందిన వెలకట్టలేని బహుమానమని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు.

### కూటమి ప్రభుత్వం... ప్రజా సంక్షేమ ప్రభుత్వం: నాగబాబు

కూటమి ప్రభుత్వం... ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని జనసేన నేత నాగబాబు అన్నారు. సంక్షేమ పథకాలు నూటికి నూరు శాతం అమలు చేస్తామని ఆయన చెప్పారు. పిఠాపురంలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నాగబాబు, పీ.హరిప్రసాద్ పాల్గొన్నారు. ఇంటింటికీ స్వయంగా వెళ్లి నాగబాబు పెన్షన్లు అందజేశారు. ఈ విషయాన్ని జనసేన పార్టీ వెల్లడించింది.

# కర్నూలు లో మట్కా జూదం 'ఓపెన్', జీవితం 'క్లోజ్'

(మొదటి పేజీ తరువాయి..)

పుణే, చంద్రాపూర్, నాగాపూర్, హైద్రాబాద్ కేంద్రాలుగా సాగుతున్న ఇటీవల కాలంలో కర్నూలు జిల్లాలో యేథేచ్ఛగా జరుగుతోంది. నిత్యం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు దందా సాగుతోంది. ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాగే ఆటను తెలంగాణ, కల్యాణ్ అని, రాత్రి 12 గంటల వరకు సాగే ఆటను ముంబాయిగా పిలుస్తుంటారు. ఓపెన్, క్లోజింగ్, బ్రాకెట్, పానా పేర్లతో దందా నడుస్తోంది. గతంలో ఈ ఆట జిల్లాలో తగ్గినట్లు అనిపించినా, కొన్ని మాసాలుగా మళ్లీ జోరందుకోంది.

మురికి వాడల్లోనే ఎక్కువగా....

కర్నూలు జిల్లాలోని పలు పట్టణాలు, గ్రామాల్లో గల మురికి వాడల్లో మట్కా ఆట జోరుగా జరుగుతోంది. మురికి వాడల్లో కూలీ, నాలీ చేసుకునే చాలా మంది మట్కా జూదానికి అలవాటుపడుతున్నారు. ఎక్కువగా యువత మట్కా జూదం బారిన పడుతోంది. రోజంతా సంపాదించినదంతా సాయంత్రం మట్కా జూదంల పెట్టి పోగొట్టుకుంటున్నారు. పోలీసులు అడపా దడపా దాడులు చేస్తుండడంతో ఎలాంటి అడ్డంకులు లేకుండా సాగుతోంది.

మధ్యవర్తులదే హవా....

మట్కా జూదంలో మధ్యవర్తులదే హవా కొనసాగుతోంది. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు వీరు నంబర్లతో కుస్తీలు పడుతూ జూదరులకు సలహాలు, సూచనలు ఇస్తుంటారు. జిల్లాలో సుమారు పాతిక మంది వరకు మధ్యవర్తులున్నట్లు అంచనా ఉంది. మధ్యవర్తులు చెప్పింది నమ్మి జూదరులు ఆటలో డబ్బులు పోగొట్టుకొని లబోదిబోమంటున్నారు.




### ప్రతి రోజు లక్షల్లో దందా...

జిల్లాలో ప్రతి రోజు లక్షల్లో దందా సాగుతోంది. ఒక్కో మధ్యవర్తి రోజు కు రూ. 5 వేల నుంచి రూ. 10 వేల వరకు కమిషన్లను దండుకుంటున్నారు. ఓపెన్, క్లోజింగ్, బ్రాకెట్, పానా పేరిట ఆట సాగుతోంది. మట్కా లో మొదటగా మూడు నంబర్లు ఆ రోజు వచ్చినట్లుగా విడుదల చేస్తా రు. ఆ నంబర్లను ఫోన్‌ల ద్వారా ఇక్కడి నిర్వాహకులు తెలుసుకొని ప్రకటిస్తారు. ఇలా మట్కా ఆటను అర్ధరాత్రి వరకు జిల్లాలో యథేచ్ఛగా ఆడుతున్నారు. ఆటగాళ్లు క్లోజింగ్ నంబర్ వచ్చే వరకు వేచిచూస్తూ నంబర్ తెలుసుకునేందుకు పడిగాపులు కాస్తున్నారు.

ఫోన్లలోనే ఎక్కువగా....

జిల్లాలో మట్కా ఆడే వారంతా దాదాపుగా ఫోన్లనే వినియోగించు కుంటున్నారు. మధ్య వర్తులు ఫోన్లలోనే నంబర్లు చెప్పి ఆడుతున్నారు. ముంబాయి, హైద్రాబాద్ వంటి నగరాల్లో గల బడా ఏంజట్లతో సంబందాలు పెట్టుకొని మట్కాను కొనసాగిస్తున్నారు. ఇంటర్‌నెట్, ఫోన్‌ల ద్వారా ఎప్పటికప్పుడు నంబర్లను సేకరిస్తూ తమ వ్యాపార కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. జిల్లాలోని దేవనకొండ,ఆస్పరి , కోసిగి , ఆలూరు మండలల్లో బయటకు పొక్కనీయకుండా జరుపుతున్న మట్కా వ్యాపారం వల్ల పలు చిన్నాచితక కుటుంబాలు రోడ్డు పాలు అవుతున్నాయి. అసలే రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబాలు ఈ మాట్కా మహమ్మారికి చిక్కి మరింత ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మట్కా నియంత్రణకు అవసరమైన చర్య లు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వారి ఆనందమే కూటమి సర్కార్‌కు వెలకట్టలేని బహుమానం



అమరావతి, ఆగస్టు 1: రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జరుగుతోంది. వేకువజాము నుంచే ఎమ్మెల్యేలు, అధికారులు లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను అందజేస్తున్నారు. ఈ సందర్భంగా పెన్షన్ల పంపిణీపై విద్యా, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. "ఒకటో తేదీ తెల్లవారి ఆరు గంటలకే పెంచిన పింఛను రూ.4000 ఇంటి వద్దే అందుకున్న అవ్వాతాతల మోముల్లో చిరునవ్వులే మా కూటమి ప్రభుత్వానికి దీవెనలు. పింఛన్లు అందుకున్న ఒంటరి మహిళలు, దివ్యాంగులు చెబుతున్న కృతజ్ఞతలే మాకు ఆశీస్సులు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుకున్న లక్షలాదిమంది వ్యక్తం చేసిన ఆనందమే కూటమి ప్రభుత్వానికి అందిన వెలకట్టలేని బహుమానం" అంటూ లోకేష్ ట్వీట్ చేశారు.

### మాటకు కట్టుబడి పెన్షన్ల పంపిణీ: కదిరి ఎమ్మెల్యే

గతంలో మాట తప్పను అని ప్రగల్భాలు పలికిన వైఎస్ జగన్ వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు సమయం తీసుకున్నారని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాటకు కట్టుబడి పెంచిన పెన్షన్లను అందజేస్తున్న ఘనత చంద్రబాబుదే అని చెప్పుకొచ్చారు .ప్రజల మధ్య పండగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పేదల కోసం పరితపిస్తున్న సీఎం చంద్రబాబు అని అన్నారు. లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం ప్రస్ఫుటంగా కనబడుతోందన్నారు. ఎన్టీఆర్ భరోసా చరిత్రలో నిలవబోతున్నదని తెలిపారు. వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు ప్రభుత్వం మనోధైర్యం కల్పిస్తోందన్నారు. 55 రోజుల్లో రెండోసారి పెన్షన్ పంపిణీతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. చంద్రబాబు వస్తేనే రాష్ట్రంలో పరిపాలన బావుంటుందని ప్రజలు గ్రహించారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. వందకు వంద శాతం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. సంక్షేమం,అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వెంకట ప్రసాద్ పేర్కొన్నారు.

# ముగిసిన తెలంగాణ కేబినెట్ భేటీ..



హైదరాబాద్: తెలంగాణ కేబినెట్ సమావేశం ముగిసింది. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో జరిగిన ఈ భేటీలో మంత్రివర్గం పలు కీలకమైన నిర్ణయాలు తీసుకుంది. ధరణి పోర్టల్ పేరు 'భూమాత'గా మారుస్తూ కేబినెట్ నిర్ణయించింది. జాబ్ క్యాలెండర్‌కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రేషన్ కార్డుల కోసం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. మిగతా నిర్ణయాలు ఇవే.. హుస్నాబాద్ నియోజకవర్గంలోని గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి నిఖత్ జరీన్, సిరాజ్‌లకు ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ ఉద్యోగం జీహెచ్ఎంసీలో ఔటర్ గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు ఈ కమిటీలో సభ్యులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, శ్రీధర్ బాబు కొత్త రేషన్ కార్డులకు కేబినెట్ ఆమోదం విధివిధానాల ఖరారుకు మంత్రి ఉత్తమ్ అధ్యక్షతన కమిటీ.. సభ్యులుగా పొంగులేటి, దామోదర రాజనర్సింహ రేపు సభలో జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయనున్న ప్రభుత్వం. నిజాం షుగర్ ఫ్యాక్టరీ తిరిగి ప్రారంభించాలని క్యాబినెట్ నిర్ణయం గవర్నర్ కోటాలో కోదండరాం, అమీర్ అలీఖాన్‌లను ఎమ్మెల్సీలుగా నియమించేందుకు గవర్నర్‌కి రికమండ్ చేయాలని కేబినెట్ నిర్ణయం నిజాం షుగర్ ఫ్యాక్టరీ తిరిగి ప్రారంభించాలని నిర్ణయం మూసీలో ఎప్పటికీ ఫ్రెష్ వాటర్ ఉండేందుకు తగు నిర్ణయాలు తీసుకున్న కేబినెట్ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీఖాన్ అసెంబ్లీ కమిటీ హాల్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. గవర్నర్ కోటాలో కోదండరాం, అమీర్ అలీఖాన్‌లను ఎమ్మెల్సీలుగా నియమించేందుకు గవర్నర్‌కి రికమండ్ చేయాలని కేబినెట్ నిర్ణయించిందని చెప్పారు. రేపు (శుక్రవారం) అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పారు. అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు విడివిడిగా ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని చెప్పారు. రేషన్ కార్డుల కోసం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన, దామోదర రాజనరసింహా, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభ్యులుగా సబ్ కమిటీ ఏర్పాటు చేశామని వివరించారు. మరోవైపు రాజీవ్ రతన్ కొడుకు హరీ రతన్‌కు మున్సిపల్ కమిషనర్‌గా ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించిందని పేర్కొన్నారు. మరోవైపు గౌరవెల్లి ప్రాజెక్టు కోసం నిధులు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని చెప్పారు.

# పోస్టుమార్టం చేయలేక పారిపోదామనుకున్నా - వయనాడ్‌లో మృతదేహాలను చూసి వణికిపోతున్న డాక్టర్లు



కొండచరియలు విరిగిపడిన కేరళలోని వాయనాడ్లో వైద్యులు, నర్సులు, ఇతర ఆరోగ్య కార్యకర్తలు 24 గంటలు నిరంతరం పనిచేస్తున్నారు. విధ్వంసకర ఘటనలో తీవ్రంగా గాయపడిన వారికి చికిత్స అందించడం, మృతదేహాలకు పోస్టార్టం చేయడం వారికి భారంగా మారుతోంది. ఓ మహిళా డాక్టర్ హృదయ విదారకమైన కథనాన్ని మీడియాతో పంచుకున్నారు. ఆమె ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యురాలిగా పనిచేస్తున్నారు. ప్రమాదంలో మరణించిన వ్యక్తుల పోస్టార్టం నిర్వహించే బాధ్యతను ఆమె నిర్వర్తిస్తున్నారు. తనకు పోస్టార్టం చేయడం అలవాటని, అయితే వాయనాడ్ కొండచరియలు విరిగిపడిన తర్వాత మృతదేహాలను తీసుకువచ్చిన పరిస్థితిని చూసి కలవరపడ్డానని మహిళా డాక్టర్ చెప్పారు.

### పారిపోదాం అనుకున్నా

విధ్వంస ప్రాంతంలో శిథిలాలను తీస్తున్న కొద్దీ మృతదేహాలు బయటపడుతూనే ఉన్నాయి. ఇప్పటికే 250లకు పైగా మృతదేహాలను బయటకు తీసినట్లు సమాచారం. అయితే, దారుణ స్థితిలో ఉన్న వాటిని చూసి వైద్యులు కూడా వణికిపోతున్నట్లు తెలుస్తోంది. అక్కడి హృదయవిదారక పరిస్థితులతో కలత చెందుతున్నట్లు శవపరీక్షలు చేస్తోన్న వైద్యులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అక్కడికి వస్తున్న మృతదేహాలన్నీ ఛిద్రమై ఉన్నాయని డాక్టర్ చెప్పారు. కొందరి ముఖాలు బాగా చిట్లి.. ఎవరో ఉద్దేశపూర్వకంగా తమ ముఖాలను కొట్టి చితకబాదినట్లు అనిపించిందని డాక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా డాక్టర్ మాట్లాడుతూ.. నా కెరీర్లో నేను చాలా మృతదేహాలకు పోస్ట్ మార్టం చేశాను. కానీ ఇక్కడ పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉన్నాయి. ఓ శరీరం చూస్తే మొత్తం చిద్రమైపోయింది. రెండో దాన్ని అసలు చూడలేకపోయాను. అది కూడా ఏడాది చిన్నారిది. అటువంటి మృతదేహాలు వస్తూనే ఉన్నాయి. అందులో అనేకం గుర్తు పట్టలేని విధంగా ఉండడం కలచివేసింది. ఇక పోస్టు మార్టం చేయలేనని అనుకున్నా. ఆ ప్రాంగణం నుంచి బాధితుల సంరక్షణ కేంద్రానికి పారిపోదాం అనుకన్నా. కానీ ప్రత్యామ్నాయం లేదు. అలా మొత్తంగా 18 మృతదేహాలకు శవపరీక్ష నిర్వహించా" అని వయనాడ్ ఘటన ప్రదేశంలో విధులు నిర్వర్తిస్తున్న ఓ మహిళా డాక్టర్ ఆవేదన వ్యక్తం చేసింది.

### అన్ని మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి

ఇదిలావుండగా, రాష్ట్ర ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ మాట్లాడుతూ.. గురువారం ఉదయం 7 గంటల వరకు శరీర భాగాలతో సహా మొత్తం 256 పోస్టుమార్టంలు నిర్వహించబడ్డాయి. ఇవి మొత్తం 256 మృతదేహాలు కాదు, కొన్ని మృతదేహాల భాగాలు కూడా ఇందులో ఉన్నాయి. 154 మృతదేహాలను జిల్లా యంత్రాంగానికి అప్పగించాం. మలప్పురం జిల్లా పోతుకల్ ప్రాంతం నుంచి నదిలో కొట్టుకుపోయిన మృతదేహాలకు పోస్టుమార్టం కూడా చేశామన్నారు. శిబిరంలో నివసిస్తున్న ప్రజలు మానసిక సమస్యలతో బాధపడుతున్నారు. కౌన్సెలింగ్ అందించబడుతుందని మంత్రి తెలిపారు. ప్రత్యేక అధికారి సీరం సాంబశివరావు మాట్లాడుతూ వారసులు లేని మృతదేహాలను దహనం చేసేందుకు ప్రోటోకాల్ అమలులో ఉందన్నారు. 129 మొబైల్ ఫ్రీజర్లు ఉన్నాయి. వీటిలో 59 ఉపయోగించబడతాయి. మొబైల్ ఫ్రీజర్లను అందించేందుకు కర్ణాటక సిద్ధమైందని మంత్రి తెలిపారు.

### 297కి చేరిన మృతుల సంఖ్య

వయనాడ్లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో 450 వరకు ఇల్లు సహా భవనాలు ధ్వంసమయ్యాయి. ఇప్పటి వరకు మొత్తం 297మంది చనిపోయారు. మరో 29 మంది చిన్నారులు అదృశ్యమైనట్లు తెలుస్తోంది. గురువారం వాయనాడ్లో ముఖ్యమంత్రి పినరయి విజయన్ అధ్యక్షతన జరిగిన అధికారిక సమావేశంలో కొండచరియలు విరిగిపడటంతో మూడు రోజుల పాటు జరిగిన రెస్క్యూ ఆపరేషన్లో ప్రాణాలతో బయటపడిన వారందరినీ రక్షించినట్లు అంచనా వేశారు. ముండ్కై, అత్తమాల ప్రాంతాల్లో సజీవంగా చిక్కుకునే అవకాశం లేదని కేరళ-కర్ణాటక సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ వీటీ మాథ్యూ సమావేశానికి తెలిపారు. 500 మంది ఆర్మీ సిబ్బంది ముండ్కై మరియు చురల్మల ప్రాంతంలో వెతకడానికి అందుబాటులో ఉన్నారు.

# 7వ తేదీకి వాయిదా పడిన ఏపీ క్యాబినెట్ భేటీ

ఏపీ క్యాబినెట్ భేటీ 7వ తేదీకి వాయిదా పడింది. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం రేపు ఉదయం 11 గంటలకు జరగాల్సి ఉంది. దాన్ని 7వ తేదీకి వాయిదా వేస్తూ తాజాగా నిర్ణయం తీసుకున్నారు. క్యాబినెట్లో చర్చించాల్సిన ప్రతిపాదనలను 5వ తేదీ మధ్యాహ్నం 2 గంటల్లోగా సాధారణ పరిపాలన శాఖకు పంపాలని సీఎస్ నీరబ్కుమార్ వివిధ శాఖల కార్యదర్శులను ఆదేశించారు. కాగా, ఈ నెల 2వతేదీన జరగాల్సిన కేబినెట్ సమావేశం 7వ తేదీన జరుగుతుందని నూతనంగా జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. పలు కీలక బిల్లులకు ఆమోదం తెలిపే అవకాశాలున్నాయి.మరోవైపు చంద్రబాబు ఆగస్టు 1న శ్రీశైలం పర్యటనకు వెళతారు.. అలాగే శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం గుండుమలలో పింఛన్లు పంపిణీ చేయనున్నారు. వరుస పర్యటనల కారణంగానే కేబినెట్ భేటీని వాయిదా వేశారని తెలుస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగే ఈ మంత్రివర్గ సమావేశానికి సంబంధించి వివిధ శాఖల నుంచి ప్రతిపాదనలు పంపాలని కోరారు.

# గౌరీదేవి పేట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పంపిణీ కార్యక్రమం



ఎటపాక **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గౌరీదేవిపేట గ్రామంలో రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యేమిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు నెలలో కూడా వికలాంగులకు 6000 వృద్ధులకు ఒంటరి మహిళలకు 4000 రూపాయలు ఈరోజు ఎటపాక మండలం గౌరీదేవిపేట గ్రామంలో వైస్ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు సర్పంచ్ ఉలవల శివ కనకరాజు ఉప సర్పంచ్ మడకం నరసింహారావు గ్రామ కార్యదర్శి అమరవరపు రాము అందరి చేతులు మీదుగా పెన్షన్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆకుల కొండయ్య చంద్రు రాజా సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కాట్నపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో డైరెక్టర్లకు సన్మానం



చొప్పదండి, **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** చొప్పదండి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గా నూతనంగా ఎన్నికైన చుప్ప శ్రీనివాస్,కొత్తపెల్లి నవీన్ లకి కాట్నపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి గా చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి హాజరై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ను గుర్తించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం డైరెక్టర్లుగా నియమించి రైతులకు అను నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేయాలని సూచించారని చెప్పారు.కార్యక్రమంలో నాల్గు గ్రామాల రైతులు కార్యకర్తలు,పెద్దఎత్తున పాల్గొని ఎన్నికైన డైరెక్టర్లకు సన్మానం శుభాకాంక్షలు తెలిపారు.

## జీలుగుమిల్లి మెయిన్ రోడ్డు లో ఉన్న బస్టాండ్ ను ఎమ్మెల్య్ సొంత నిధులతో పూర్తి చేయనున్నారు



జీలుగుమిల్లి **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి: మండల ప్రజలాకు సరైన బస్టాండ్ లేక ఇక్కట్లు పడుతున్నారు అని తెలిసి, పిర్యాదు మేరకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఎంత ఖర్చు ఐనా నేను బరిస్తాను..అని ఒక అడుగు ముందుకు వేసి వెనువెంటనే దగ్గర ఉండి పనులు చేయిస్తున్నారు.. అలాగే గవర్నమెంట్ నుండి కూడా పూర్తి సాకారం అందేలా జరుగుతుంది అన్నారు. అలాగే ఈ స్టాప్ వద్ద ఎక్స్ప్రెస్ బస్సులు కూడా ఆగెలగా ఉన్నత అధికారులతో ఎమ్మెల్యే ఫోన్ లో మాట్లాడి ప్రయాణికులకు ప్రయాణం మరింత వేగంగా వెళ్లే లా సుఖాన్తరం చేశారు. జీలుగుమిల్లి ప్రజలు, విశ్లేషకులు.. చూసి గత 30సంవత్సరాలనుండి.. ఎక్కడ గొంగళి అక్కడే ఉంది..గెలిచినా 50 రోజులు కాకుండానే ఎమ్మెల్యే చిర్రి బాల రాజు చేస్తున్న పనికి. గ్రామస్తులు గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు పలువురి నాయకుల ద్వారా ప్రశంసలు అందుకుంటున్నారు ఇలాగే రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఇంకా మంచి మంచి కార్యక్రమాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు



ఈ కార్యక్రమం లో ఏలూరు జిల్లా జనసేన కార్యదర్శి గడ్డమనుగు రవి మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము అనిల్ మధు, సాయి బుట్టాయిగూడెం ప్రెసిడెంట్ బుచ్చి రాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తక్షణ సహాయం గత ప్రభుత్వం కంటే "కూటమి ప్రభుత్వంలో 40 శాతం అదనం "

- జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి
- కూటమి ప్రభుత్వం అత్యవసర సహాయం అందించాం
- ప్రతి కుటుంబానికి మూడు వేల రూపాయలు
- గోదావరి ప్రాంతాలలో బోట్లను సైతం అందుబాటులో ఉంచము



వి.ఆర్ పురం, **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** వరదల్లో నష్ట పోయిన అంద రికీ వారందరికీ గత వైసిపి ప్రభుత్వం ఇచ్చిన తక్షణ సహాయం కంటే 40 శాతం అదనంగా కూటమి ప్రభుత్వం ఇవ్వటం జరిగిందని ఇది ఒక్క చంద్ర బాబు నాయుడు వలనే అవుతుందని జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి అన్నారు. గురువారం మండల అభివృద్ధి కార్యాలయం జడ్పిటిసి చాంబర్లో నిర్వహించిన సమావేశం నిర్వహించారు. ఈ సందృంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం జూలై నెలలో యాభై ఐదు గోదావరి వరద వచ్చిందని ఈ వరద వలన మండలంలో మేజర్ పంచాయతీలలో అధిక గ్రామాలు వరద ప్రభావానికి గురయ్యాయని అన్నారు.ముంపుకు గురైనా ప్రాంతాలకు కూటమి ప్రభుత్వం అత్యవసర సహాయం ప్రతి కుటుంబానికి మూడు వేల రూపాయలు, తర్పాలియన్ ,నిత్యవసర సరుకులు అందించటం జరిగిందన్నారు. అలాగే గోదావరి ప్రాంతాలలో బోట్లను సైతం అందుబాటులో ఉంచమన్నారు. పెళ్లి అయ్యి రేషన్ కార్డు లేని ప్రతి వరద భదితుడికి తక్షణ సహాయం కింద ఇవ్వడం జరిగిందని అదేవిధంగా ప్రజలకు అందరికీ ఇరవై ఐదు కేజీల బియ్యం, కిరోసిన్, కేజీ మంచి నూనె కేజీ ఉల్లిపాయలు కేజీ కందిపప్పు అందించామన్నారు. అనుకోకుండా సంభవించిన ఈ వరదల్లో అధికారులందరూ సక్రమంగా బాధ్యతాయుతంగా వారి వారి పనులను సకాలంలో చేశారని గుర్తుచేశారు. వారందరికీ కూటమి ప్రభుత్వం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, రాష్ట్ర తెలుగు ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్ కుమార్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్, ఐ టి డి పి కన్వీనర్ ముత్యాల సిద్దు, పాయం రామారావు,ముత్యాల రమేష్, సోడే వెంకమ్మ , బూత్ ఇన్చార్జులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే కూన రవి కుమార్



ఆముదాలవలస నియోజకవర్గం **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** పొందూరు మండలం లోని కనిమెట్ట గ్రామంలో ఈరోజు జరిగిన ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పంపిణీ కార్యక్రమంలో ఆముదాలవలస శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ కూన రవికుమార్ గారు పాల్గొన్నారు ఆయనతోపాటు ఆముదాలవలస తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు తాడి బోయిన చంద్రశేఖర్ యాదవ్ మరియు మండల తెదేపా నాయకులు మరియు కార్యకర్తలు ,మహిళలు ,యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారద్దు

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



వరంగల్ **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు. గంజాయి మరియు ఇతర పదార్థాల వినియోగం పట్ల కలిగే నష్టాలపై కేయుసి పోలీసుల కిట్స్ కళాశాలలో డివిజన్ పోలీసుల అధ్వర్యంలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందని. ఈ ప్రమాదం భారీన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని. కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాల సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం ఓ కలగానే మిగిలి పోతుందని. కొంత మంది వ్యక్తులు తమ డబ్బు సంపాదన కోసం గంజాయి లాంటి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడి యువతకు అందించడం జరుగుతోందని. ఇలాంటి స్వార్థపరుల చేతుల్లో యువత బలికావద్దని. ఎన్నో అశలతో మిమ్మల్ని ఉన్నత చదువులు చదివించి మీ బంగారు భవిష్యత్తుకై ఎదురుచూసే తల్లిదండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారడంతో తల్లిదండ్రులు ఎలాంటి వేదనకు గురౌవుతున్నారు. ప్రతి ఒక్కరు మీ తల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించండి మత్తు పదార్థాల వినియోగం ద్వారా ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, ఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతాయని యువత గ్రహించాలని. అలాగే మీ తోటి మిత్రులు గంజాయిని సేవిస్తున్నట్లయితే మత్తు పదార్థాల వినియోగం ద్వారా నష్టాలపై వారి అవగాహన కల్పించాలని. ప్రధానంగా గంజాయి లాంటి మత్తు పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వం ప్రత్యేక చోరవ చూపిస్తోందని. ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నియంత్రణకై డ్రగ్స్ కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్కడైనా మత్తు పదార్థాలు సేవిస్తున్న, రవాణా, విక్రయాలు పాల్పదుతున్న వారిపై పట్టుకోవడే ఈ విభాగం ప్రత్యేకతని. ఎవరైన మత్తు పదార్థాలు అమ్మిన, సేవించిన 8712584473కు సమాచారం అందించడం ద్వారా వారిపై తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని. పెద్దఎత్తున గంజాయి సమచారం అందించిన వారికి నగదు పురస్కారం కూడా అందజేయబడుతుందని. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని, మనందరం గంజాయి రహిత కమిషనరేట్ గా మారుద్దామని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రమాణం చేయించడంతో పాటు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన వాల్ పోస్టర్లను పోలీస్ కమిషనర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి , స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, నార్కోటిక్ విభాగం ఏసీపీ సైదులు, కిట్స్ ఇంజరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి, కె యూసి ఇన్స్ స్పెక్టర్ సంజీవ్,నార్కోటిక్ విభాగం ఇన్స్ స్పెక్టర్ సురేష్తో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి ఆధ్వర్యంలో కుక్కునూరు గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది



కుకునూరు **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం కుకునూరు గ్రామంలో కూటమి ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది ఉదయం 6 గంటల నుండి పెన్షన్ ఇవ్వడం జరిగింది ప్రభుత్వం రెండో వ నెల ఫించన్లు పండుగ ప్రారంభమైంది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి కూటమి ప్రభుత్వ ఆదేశాలు అనుగుణంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశాలతో అలాగే జనసేన అధ్యక్షుడు ములిశెట్టి యుగంధర్, బిజెపి మండల కోశాధికారి వాడపల్లి లక్ష్మణచార్యులు, కుకునూరు లో కుకునూరు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు అధ్వర్యం లో ఉదయం ఆర్ గంటల నుండి సచివాలయ సిబ్బందితో కలిసి ఫించన్లు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు, జనసేన నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు పాల్గొన్నారు

కుక్కునూరు గవర్నమెంట్ కాలేజ్ పుస్తకాలు పంపిణీ

పుస్తకాల పంపిణీ జరిగింది అదేవిధంగా అనేక రకాల సదుపాయాలు కల్పించిన కూటమి నాయకులకు సన్మాన కార్యక్రమం జరిగింది, అదేవిధంగా ప్రభుత్వం విద్యార్థుల మీద ఉన్న శ్రద్ధ కలిగి ఉందని ఉపా ధ్యాయులు చాలా సంతోషించారు ఇలాంటి మెటీరియల్ వస్తుందని ఈరోజు అనుకోలేదని విద్యార్థులు అన్నారు, ఎన్డీఏ ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు జూనియర్ కాలేజీ బృందం



## సామాజిక భద్రత ప్రభుత్వ ఆశయం

### -లబ్ధిదారుల ఇంటివద్దే రూ.4000 ఫించన్ పంపిణీ

### -టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్



రేపల్లె **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** సామాజిక భద్రత ప్రభుత్వ ఆశయమని రాష్ట్ర రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరులు టిడిపి నాయకులు శివ పసాద్ అన్నారు.ఎన్టీఆర్ భరోసా పెంచిన పింఛన్ ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తుందని అన్నారు .పట్టణంలోని పలు వ వార్డుల్లో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలతో పింఛన్ పంపిణీ చేశారు. లబ్ధిదారులైన వృద్ధులు, వితంతువులకు రూ .4000 వేలు, విభిన్న ప్రతిభావంతులకు రూ 6000, నడవలేని ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి రూ. 15000 అందజేసినట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు, ఆశలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో కూటమి సభ్యులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు పింఛన్లు రూ.3000 నుండి రూ. 4000 రూపాయలకు, విభిన్న ప్రతిభావంతులకు రూ 3000 నుండి రూ .6000 రూపాయలు పెంచినట్లు గుర్తు చేశారు. అవ్వ తాతలకు పెంచిన పింఛన్లను అధికారుల సాయంతో లబ్ధిదారుల ఇంటి వద్ద అందజేశామన్నారు. దేశ చరిత్రలో మొదటిసారిగా ఎమ్మెల్యేలు స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు అందజేయడం ప్రజా ప్రభుత్వ పాలనకు నిదర్శనం అన్నారు. ప్రజలందరి మద్దతుతో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామని, ప్రజల ఆశలకు అనుగుణంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చటమే ప్రథమ కర్తవ్యంగా భావించి మాట ఇచ్చిన ప్రకారం పింఛన్ లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, దేవగిరి రవి పంతాని సాయి, తదితరులు పాల్గొన్నారు

## పి. అంకంపాలెం లో ఎంపీటీసీ నాలి శ్రీను ఆధ్వర్యంలో లబ్ధిదారుడు ఇంటి వద్దకే 4000 , పింఛన్ పంపిణీ



జీలుగుమిల్లి **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం పి. అంకంపాలెం గ్రామంలో ఎంపీటీసీ నాలి శ్రీను ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రతి ఒక్క లబ్ధిదారులు పెంచిన మొత్తాన్ని లబ్ధిదారింటికి పెన్షన్ ఇవ్వడం జరిగింది ఎన్టీఆర్ భరోసా పెంచిన పింఛన్ ఎంపీటీసీ నాలి శ్రీను పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తుందని అన్నారు.పట్టణంలోని పలు వ వార్డుల్లో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలతో పింఛన్ పంపిణీ చేశారు. లబ్ధిదారులైన వృద్ధులు, వితంతువులకు రూ .4000 వేలు, విభిన్న ప్రతిభావంతులకు రూ 6000, నడవలేని ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి రూ. 15000 అందజేసినట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు, ఆశలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో కూటమి సభ్యులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు పింఛన్లు రూ.3000 నుండి రూ. 4000 రూపాయలకు, విభిన్న ప్రతిభావంతులకు రూ 3000 నుండి రూ .6000 రూపాయలు పెంచినట్లు గుర్తు చేశారు. అవ్వ తాతలకు పెంచిన పింఛన్లను అధికారుల సాయంతో లబ్ధిదారుల ఇంటి వద్ద అందజేశామన్నారు. దేశ చరిత్రలో మొదటిసారిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాలి శ్రీను, సర్పంచ్ బుద్ధ జగ్గారావు, బీసీ సెల్ నాయకులు తోట బాలు, ఉప సర్పంచ్, పాలగాని నాగరాజు,, పెరుమాళ్ళ దుర్గారావు, కొత్తపల్లి పవన్ జనసేన నాయకులు, కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## తిరుమలదేపేట పంచాయతీలో కూటమి ఆధ్వర్యంలో లబ్ధిదారుడు ఇంటి వద్దకే పింఛన్ పంపిణీ



టీ . నరసాపురం **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా టీ. నరసాపురం మండలం తిరుమల దేవి పేట గ్రామంలో కూటమి జరిగింది ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశాల మేరకు ప్రతి ఒక్క లబ్ధిదారులు పెంచిన మొత్తాన్ని లబ్ధిదారింటికి పెన్షన్ ఇవ్వడం జరిగింది ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లో పాల్గొన్నారు ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తుందని అన్నారు. టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలతో పింఛన్ పంపిణీ చేశారు. లబ్ధిదారులైన వృద్ధులు, వితంతువులకు రూ .4000 వేలు, పెన్షన్ ఇవ్వడం జరిగింది ప్రజల ఆకాంక్షలకు, ఆశలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో కూటమి సభ్యులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు పింఛన్లు రూ.3000 నుండి రూ. 4000 రూపాయలకు, విభిన్న ప్రతిభావంతులకు రూ 3000 నుండి రూ .6000 రూపాయలు పెంచినట్లు గుర్తు చేశారు. అవ్వ తాతలకు పెంచిన పింఛన్లను అధికారుల సాయంతో లబ్ధిదారుల ఇంటి వద్ద అందజేశామన్నారు. దేశ చరిత్రలో మొదటిసారిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ ప్రెసిడెంట్ దాసరి నాని, దాసరి నరసింహారావు, ఎంపీటీసీ శ్రీను, తోట రామకృష్ణ, బిజెపి, నాయకులు, రామలింగేశ్వరరావు, రాయల మల్లేష్, దాసరి పుల్లారావు గ్రామ పెద్దలు కూటమ నాయకులు పాల్గొన్నారు



## జనసేన మండల ప్రెసిడెంట్ యుగంధర్ ఆధ్వర్యంలో పెన్షన్ పంపండి



కుక్కునూరు **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం దామచర్ల గ్రామపంచాయతీలోని పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రీ బాలరాజు ఆదేశానుసారం ,గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామ ఎన్ డి ఏఅధ్యక్షుల సమక్షంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు గారుములిశెట్టి యూగందర్ సమక్షంలో పెన్షన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు .గత ప్రభుత్వంలో 3000 ఇచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా మొదటి సంక్షేమ పథకమైన అవ్వా తాత లకు పెన్షన్ భరోసా కార్యక్రమంలో భాగంగా 4000 రూపాయలను ప్రతి పెంక్షన్ దారులకు అందజేయడం జరుగుతుంది. చంద్ర బాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఎన్నికల హామీని నెరవేర్చాలని సంతోషంగా చెప్పగలము. ఈ యొక్క కార్యక్రమంలో దామరచర్ల సర్పంచ్ కన్నయ్య టిడిపి గ్రామ అధ్యక్షుడు సత్యానారాయణ జనసేన గ్రామఅధ్యక్షుడు పసుపులేటి నవీన్, జనసేనమండల ఉపాధ్యక్షుడు మొదుంపరపు వెంకన్నా బాబు ,కుకునూర్ సీతారామయ్య, టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## లబ్ధిదారులగడప వద్దకే పింఛన్





**ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు సప్త పుర గ్రామాల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఆదేశాలు మరియు ఎమ్మెల్యే లు కూన రవి కుమార్ గొండు శంకర్ మేరకు ఇంచార్జ్ సనపల కొండయ్య ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి . కూన శ్రీనివాసరావు ,పి రమణ రావు , ఎస్ ఈశ్వర్ రావు , అల్లు రామ కృష్ణ సమక్షంలో ఈరోజు ఇంటింటా ఎన్నికలు ఇచ్చిన హామీ ప్రకారం పెంపుదల చేసిన పింఛన్లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రతి ఒక్క హామీ ని అమలు చేస్తారని ప్రజలకు తెలియజేస్తూ అని అన్నారు. ఈ కార్య క్రమం లో వీఆర్వో సెక్రటరీ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్థులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ కండువా కప్పుకున్న బిఆర్ఎస్ కార్పొరేటర్



వరంగల్ **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** వరంగల్ జిల్లా: వరంగల్ తూర్పు నియోజకవర్గం లో డివిజన్ కార్పొరేటర్లు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరూ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఆధ్వర్యంలో ఓ సిటీ క్యాంప్ అఫిస్ లో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్న వారిలో సోమిశెట్టి ప్రవీణ్, పల్లం పద్మ రవి, భోగి సువర్ణ సురేష్, తదితరులు ఉన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన స్థానిక ఎమ్మెల్యే కొండ సురేఖ తెలంగాణ మంత్రి వర్గంలో స్థానం కల్పించడం పట్ల ఈ నియోజకవర్గ అభివృద్ధి చెందుతున్న దిశల వీరు చేస్తున్నట్లు తెలియజేశారు.

# ప్రతీ విద్యార్థికీ ఒక జీవిత లక్ష్యం ఉండాలి.

- రవీంద్ర భారతిలో వన్ టౌన్ ఎస్.ఐ పి.కామేశ్వర రావు
- విశిష్ట అతిథిగా ప్రముఖ వైద్యురాలు డా.పైడి.సింధూర
- జేసీఐ శ్రీకాకుళం మెయిన్ కూన అనిల్ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సులు



శ్రీకాకుళం **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** ప్రతీ విద్యార్థికీ ఒక జీవిత లక్ష్యం ఉండాలని, అప్పుడే నిర్ణీత లక్ష్యానికి చేరుకుంటామని శ్రీకాకుళం ఒకటవ పట్టన ఎస్.ఐ, పి.కామేశ్వర రావు గురువారం అన్నారు. స్థానిక మండలవీధిలోగల రవీంద్రభారతి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఘోర చంద్ సహకారంతో, జేసీఐ శ్రీకాకుళం మెయిన్ కూన.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వన్ టౌన్ ఎస్.ఐ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని, ప్రతీ విద్యార్థి తమ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. విశిష్ట అతిధి ప్రముఖ వైద్యురాలు డాక్టర్.పైడి.సింధూర మాట్లాడుతూ విద్యార్థులు సమాజం పట్ల ఎలా మెలగాలో వివరిస్తూ, ఎలా చదివితే మన లక్ష్యాన్ని చేరుకుంటామో అర్థమయ్యే విధంగా వివరించారు. ప్రతీ విద్యార్థి ఉన్నత స్థానంలో నిలిచి సమాజానికి ఉపయోగపడాలన్నారు. అనంతరం పర్సనాలిటీ డెవలప్మెంట్ పై విద్యార్థులకు జేసీఐ జోన్ ట్రైనర్ దూసి.సంతోష్ తన అమూల్యమైన సూచనలను అందించి విద్యార్థులను ఉత్తేజపరిచారు. కార్యక్రమ చివరివరకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించిన వక్త తీరును విద్యార్థులంతా ఆసక్తిగా తిలకించారు. విద్యార్థినిలు కార్యక్రమం మాకెంతో ఉపయోగకరమని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఘోర చంద్, అతిథులను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీఐ శ్రీకాకుళం మెయిన్ వైస్ ప్రెసిడెంట్ ఉర్లం.శివతేజ, రవీంద్ర భారతి ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, పొడుగు.చరణ్ పాల్గొన్నారు.

# కొర్లకోట గ్రామంలో పండగొచ్చింది



ఆమదాలవలస**ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గురువారం ఉదయం 5.30 నిమిషాలకు కొర్లకోట గ్రామంలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ సనపల. అన్నపూర్ణమ్మ, ప్రతినిధి సనపల అప్పలనాయుడు, స్పెషల్ ఆఫీసర్ పైడి కూర్మా రావు మరియు సిబ్బంది. ఈ సందర్భంగా సర్పంచ్ అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ గ్రామంలో పింఛను పంపిణీ కార్యక్రమంలో సిబ్బందికి ప్రజా ప్రతినిధులు మరియు కూటమి శ్రేణులు సహకరించి ప్రభుత్వ విధానాన్ని ప్రజలకు చేరువు చేయాల్సిందిగా కోరడమైనది.

## ఎస్సీల వర్గీకరణ రిజర్వేషన్ కు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం. చిల్కా విజయ్.



పొన్నూరు **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** ఎస్సీ ల వర్గీకరణ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు తోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకుడు చిల్కా విజయ్ పేర్కొన్నారు.ఎస్సీ రిజర్వేషన్లకు అనుకూలంగా భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గురువారం తీర్పు ఇవ్వడాన్ని చిల్కా విజయ్ హర్షం వ్యక్తం చేశారు.. పొన్నూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. మాదిగ దండోరా ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు ఆయన జోహార్లు తెలియజేశారు. మాదిగ దండోరా ఉద్యమానికి ప్రారంభం నుండి నేటి వరకు నాయకత్వం వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు మంద కృష్ణ మాదిగ కు అభినందనలు తెలిపారు.మాదిగ దండోరా ఉద్యమంలో మొదటి రోజు నుండి కష్టపడ ప్రతి ఒక్క నాయకునికి, కార్యకర్తలకు, మాదిగ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ ఉద్యమ నిర్మాణంలోనూ, ప్రతి ఉద్యమ ప్రస్థానంలోనూ ఉన్నందుకు ఈ రోజు వెలబడిన తీర్పు ,విజయాన్ని చూసి తనకు సంతోషంగా, గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఎస్సి వర్గీకరణ తీర్పు దళితుల ఐక్యతను పెంచే విధంగా ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క దళిత నాయకునిపై ఉందని పేర్కొన్నారు. వెలువడిన తీర్పు ఎమ్మార్పీఎస్ విజయంగా ఆయన వివరించారు. దళితుల రిజర్వేషన్ల ద్వారా మాదిగలకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇది ఎమ్మార్పీఎస్ దళితుల ఐక్యతతోనే సాధ్యమైందని ఆయన తెలిపారు.

## తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యం డాక్టర్ అలేఖ్య.



పొన్నూరు **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** పొన్నూరు ఇందిరానగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద గురువారం తల్లిపాల వారోత్సవాల ర్యాలీ జరిగింది .ఈ కార్యక్రమంలో డాక్టర్ వై.అలేఖ్య పాల్గొని మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే ముర్రు పాలు తాగించాలని సూచించారు. బిడ్డ శారీరక మానసిక ఎదుగుదల పెరిగి ఆరోగ్యవంతంగా జీవిస్తారని పేర్కొన్నారు.తల్లిపాలు న్యూమోనియా,అతిసారా వ్యాధి వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడుతుందని పేర్కొన్నారు. వారోత్సవాల ప్రాధాన్యతను వివరించారు.

# సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ

## - స్వయంగా పాల్గొని పరిశిలించిన తహసీల్దార్



వి.ఆర్.పురం ,**ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** ప్రభుత్వం ప్రతిషటాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్ర్యమాన్ని మండలంలోని రాజంపేట వడ్డిగూడెం వి.ఆర్.పురంలో ప్రారంభించడం జరిగిందని తాసిల్దార్ మౌలానా ఫాజిల్ పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా అన్నీ గ్రామాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు గురువారం ఆయన వరద బాధిత గ్రామాల్లో ఆయన పర్యటించారు స్వయంగా పెన్షన్లు అందుతున్న తీరును గమనించారు అనంతరం కొందరు వృద్ధులకు స్వయంగా వెళ్లి సామాజిక భద్రత పెన్షన్లు అందజేశారు. తదుపరి వడ్డిగూడెం సచివాలయం పరిధిలో ఉన్నటువంటి వరద బాధితులకు ప్రభుత్వం చే పంపిణీ చేస్తున్న 25 కేజీల బియ్యంను పంపిణీ చేశారు. ఆయన వెంట సచివాలయం సిబ్బంది, వీఆర్వో లు ,ప్రజా ప్రతినిధులు అన్నారు.



# జోనల్ కమిషనర్ గారు టౌన్ ప్లానింగ్ విభాగంలోని అధికారుల పై చర్యలు తీసుకోండి,,

## అనుమతులకు విరుద్ధంగా వందల సంఖ్యలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న భారీ రేకుల షెడ్డులు..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం,**ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** కోట్లు వెచ్చించి బౌల అంతస్తుల భవనాలు నిర్మించుకున్నాం కమర్షియల్ పర్మిషన్ల కోసం లక్షల్లో ఫీజులు చెల్లించాం, నిర్మాణాల కోసం బ్యాంకుల్లో రుణాలు తీసుకునీ నిర్మాణాలుపూర్తి చేసాం పూర్తయి చాలా కాలమవుతున్న రెంటర్స్ ఎవరు రావడం లేదని భవన యజమానులు బిల్డర్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు, టౌన్ ప్లానింగ్ విభాగంలోని చైన్ మ్యాన్లు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సహాయ సహకారాలతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా షెడ్డుల నిర్మాణానికి అనుమతులు లేనప్పటికీ నిర్వాహకులకు అంతా మేం చూసుకుంటాం అంటూ, జిహెచ్ఎంసి టౌన్, ప్లానింగ్ విభాగంలోని కొంతమంది ఉద్యోగులు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కాసులకు కక్కుర్తి పడి డ్రైవింఇన్ హొటళ్లకు, కారు వాషింగ్ సెంటర్లకు, వెహికల్ షోరూంలకు సైతం షెడ్డు నిర్మించుకోండి అంటూ అండగా నిలుస్తూన్నారు.

### వాస్తవానికి తాత్కాలిక రేకుల షెడ్డులు, ఎత్తయిన

భారీ షెడ్డుల వల్ల గతంలో చాలా ప్రమాదాలు జరిగాయి వాటిని దృష్టిలో పెట్టుకుని గత ప్రభుత్వం తాత్కాలిక రేకుల షెడ్లకు ఎత్తైన భారీ షెడ్డులకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పూర్తిగా అనుమతులను నిషేధించింది ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించిన వారి పట్ల చర్యలకు టౌన్ ప్లానింగ్ అధికారులకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది, కానీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, భవనం నిర్మించినట్లయితే పన్నుల రూపంలో ప్రభుత్వానికి పూర్తి డబ్బు కట్టక తప్పదు, అదే మీరు షెడ్డు నిర్మించినట్లయితే మాకు కొంత ముట్ట చేస్తే సరిపోతుంది అంటూ

### ప్రభుత్వనికి పొన్నూరుపంలో రావాల్సిన ఆదాయం

లంచం రూపంలో అధికారుల జేబుల్లోకి మళ్లించుకుంటూ అక్రమ షెడ్ల నిర్మాణానికి వీరి ప్రోత్సాహం ప్రోబలం అండదండలు అన్ని మెండుగా చూపడంతో, వీరి పరిస్థితి ఇప్పుడు ఎలాగంటే తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్టు అక్రమ షెడ్డులను నిలువరించలేని స్థాయికి దిగజారింది, దీన్నిబట్టి అర్థం చేసుకోవాలి వీళ్ళు ఎంత మొత్తంలో లంచాలు తీసుకుంటున్నారని, ఇలానటి ఉద్యోగుల పైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు పత్రికల్లో వార్తలు వస్తున్నా వీరి పట్ల చర్యలు శూన్యం, కనీసం ఇప్పటికైనా, శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి సర్కిల్ 20. మరియు చందానగర్ జిహెచ్ఎంసి సర్కిల్ 21,లలోనీ టౌన్ ప్లానింగ్ విభాగంలోని అధికారుల పై చర్యలు తీసుకోవాలని, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గారినీ బిల్డర్లు బిల్డింగ్ యాజమానులు కోరుతున్నారు..

## కరెంట్ లైన్ మార్చండి పి.అంకంపాలెం గ్రామస్తులు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కు వినతి పత్రం అందజేశారు



జీలుగుమిల్లి **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం పి .అంకంపాలెం బీసీ కాలనీ గ్రామస్తులు ఎమ్మెల్యేని కలిసి వినతి పత్రం అందజేశారు కలిసి పి.అంకంపాలెం లో ఎప్పటినుంచో కరెంట్ లైన్ ఇళ్ల మీద నుండి ఉండడం వల్ల ప్రజలు భయంతో బ్రతుకుతున్నారు తెగిపోయినప్పుడు చాలా ప్రమాదాలు గురవుతున్నాయి ఈ విషయాన్ని గత ప్రభుత్వ కాలంలో ఎన్నిసార్లు గత వైసిపి ప్రభుత్వం ఎమ్మెల్యే కి రాసి వినతి పత్రాలు ఇచ్చాం ఎమ్మెల్యే ఎప్పుడు పట్టించుకోలేదు , మళ్లీ ఈరోజు కూటమి ప్రభుత్వం ఏదైతే ఉందో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దగ్గరికి వచ్చి గ్రామ సమస్య ఏదైతే ఉందో సమస్యను వెంటనే పరిష్కరించాలని గ్రామస్తులు అందరూ కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగింది, దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఒక వారంలో రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు సంబంధించిన అధికారులతో మాట్లాడి మీ సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు దాంతో ప్రజలందరూ ఎమ్మెల్యేకు అభినందనలు తెలుపుకున్నారు ,కార్యక్రమంలో ఎంపీటీసీ , నాలి శ్రీను సర్పంచ్ బుద్ధ జగ్గారావు, ఉప సర్పంచ్ పాలగాని నాగరాజు, బీసీ సెల్ తోట బాలు , జనసేన నాయకులు టిడిపి కార్యకర్తలు అందరూ కలిసి ఈ సమస్యని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఈ పని చేయాలని చెప్పడం జరిగింది, కావున ఎమ్మెల్యే ఈ సమస్యని వెంటనే పరిష్కరిస్తానని సంబంధించిన అధికారులతో మాట్లాడారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

## గోదావరిఖని హిందూ స్మశాన వాటిక సుందరీకరణ పనులు ప్రారంభం...

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు గోదావరి తీరాన గల హిందూ స్మశాన వాటికలోని చెట్ల పొదలను, చెత్తాచెదారాలను తొలగించే పనులు గురువారం రోజున ప్రారంభ మైనాయని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, కాంట్రాక్టర్లు తెలిపారు.హిందూ స్మశాన వాటిక మరమ్మత్తులకు దాదాపుగా ఐదు కోట్ల రూపాయలు టెండర్లు స్థానిక కాంట్రాక్టర్లకే పనులు వచ్చాయని, స్మశాన వాటికలో మునిపెన్నడు లేనివిధంగా అత్యాధునికంగా పనులు ఉంటాయని, రానున్న ఐదు, ఆరు నెలల లోపల హిందూ స్మశాన వాటికను సుందరంగా తీర్చిదిద్దడానికి, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పలు ముఖ్యమైన సూచనలు చేశారని కాంట్రాక్టర్లు, అధికారులు తెలిపారు.



## జీవో నెంబర్ 22ను గెజిట్ చేసి, సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలి....

### ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలపై నిర్ణయం తీసుకోవాలి...

### ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ డిమాండ్...



రామగుండం **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గోదావరిఖనిలో వివిధ సింగరేణి కాంట్రాక్టు సెక్షన్లలో గేట్ మీటింగ్లు జరిగాయి. ఈ మీటింగ్ కు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ హాజరై మాట్లాడుతూ. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలపై ఇంతవరకు నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటికే ఐఎఫ్టియు కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రతిపక్ష నేతలు అందరికీ, కోల్డ్ బెల్ట్ శాసనసభ్యులందరికీ, కోల్డ్ బెల్ట్ మంత్రులందరికి సింగరేణి కాంట్రాక్టు కార్మికుల స్థితిగతులపై వివరిస్తూ, వేతనాలు పెంచాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. గత 18 రోజుల సమ్మె సందర్భంగా జీవో నెంబర్ 22 గెజిట్ చేస్తే దానిని సింగరేణిలో అమలు చేస్తామని, సింగరేణి యాజమాన్యం ప్రభుత్వానికి లేఖ రాసింది. అప్పటి ప్రభుత్వం గెజిట్ చేయకపోవడంతో జీవో 22 కోల్డ్ స్టోరేజీలో పడింది. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలన్న చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా జీవో నెంబర్ 22ను గెజిట్ చేసి, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఆ జీవోను వర్తింపజేస్తే కాంట్రాక్ట్ కార్మికులకు కొంతమేరకు లాభం కలుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గెజిట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనట్లయితే సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఐక్యం చేసి చలో హైదరాబాద్, చలో అసెంబ్లీ కార్యక్రమాలకు పిలుపుని ఇవ్వాల్సిన వస్తుందని, సింగరేణి వ్యాప్తంగా నిరవదిక సమ్మెకు సైతం పిలుపునివ్వాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం. సింగరేణి కాంట్రాక్టు కార్మికులంతా కూడా జీవో నెంబర్ 22ను గెజిట్ చేసి అమలు చేయాలని డిమాండ్తో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు ఇస్తున్నాం అని అన్నారు. ఈ సమావేశాలలో ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కొయ్యడ శంకర్, మాట్ల సమ్మయ్య, రామగుండం రీజియన్ నాయకులు ఆర్ .కళావతి, ఎం సతీష్, కుమార్, ఆర్ శ్రీనివాస్, ఎర్రల సారయ్య, పి రాజేందర్, కొయ్యడ వెంకటేష్, పద్మ,గుండ్ల పోశం, గొట్టే లక్ష్మీనారాయణ, అంజయ్య, సబిత, సమ్మక్కలక్ష్మి, టి శంకర్, రమేష్, శనిగరపు కృష్ణ, చిన్నయ్య, వెంకటేష్, జన్నారపు మధు, కొయ్యడ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 3వ.డివిజన్ న్యూ పో రాట్ పల్లి లో ఎన్టీపీసీ సిఎస్ఆర్ నిధులతో సి.సి.రోడ్డు ప్రారంభం....

### ఎన్నో రోజుల నుండి ఎదురు చూస్తున్న ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ సహకారంతో కాలనీ వాసుల కళ్ళల్లో ఆనందం....



రామగుండం **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :**గురువారం న్యూ పో రాట్ పల్లి పాండవుల వాడ, మన్నెవాడ, ఎస్టి కాలనీ వెళ్లే దారి సి.సి.రోడ్డు ఎన్టీపీసీ సిఎస్ఆర్ నిధులతో సి.సి.రోడ్డు ఎన్నో రోజుల నుండి ఎదురు చూస్తున్న ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ సహకారంతో కాలనీ వాసుల కళ్ళల్లో ఆనందం, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ సూచన మేరకు రోడ్డు వేయడం జరుగుతుంది. కాలనీవాసులు ఐదు సంవత్సరాల ఇబ్బంది ని తొలగించిన రామగుండం ఎమ్మెల్యే. పేద ప్రజల ఆశాజ్యోతి మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ కి కాంగ్రెస్ పార్టీ మూడవ డివిజన్ అధ్యక్షుడు ఈదునూరి మల్లేష్ , కాంగ్రెస్ పార్టీ సైనికుడు కుక్క శ్రీనివాస్, కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## పోస్టల్ బాధితుల సమస్యలు పరిష్కరించాలి




రేపల్లె **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** సిరిపూడి పోస్టల్ బాధితుల పోరాటకమిటీ సమావేశం సిరిపూడి గ్రామసచివాలయం వద్ద నిర్వహించడం జరిగింది..సిరిపూడి పోస్ట్ ఆఫీస్ వద్దకి ఎంక్వయిరీ నిమిత్తం వచ్చినా నగరం ఎస్సై గారినీ బాధితులు తమకు న్యాయం చేయాలని మోసంచేసి కోర్టులో లొంగిపోయనా పోస్టల్ ఉద్యోగి ఓడుగు.గోపి మనోజ్ వర్మ నిందితుడిని పోలీస్ కస్టడీకి తీసుకుని మేము జమచేసుకున్నా డబ్బులు ఇప్పించాలని పోస్టల్ బాధితులా పోరాట కమిటీగా కోరటం జరిగిందిలి... ఈ సందర్భంగా లిసిపిఎం బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు, సిరిపూడి పోస్టల్ బాధితుల పోరాట కమిటీ గౌరవాధ్యక్షులు సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలం నుంచి ఎంతో నమ్మించి ఇక్కడ విధులు నిర్వహించిన పోస్టల్ ఉద్యోగి ఒడుగు.గోపి మనోజ్ వర్మ ఖాతాదారులా డబ్బులు జమచేయకుండా సుమారు 60లక్షలు పైగా మోసం చేసి నిన్న కోర్టు ముందు హాజరవడం జరిగింది.పేదలు కష్టపడి దాచుకొంటున్నా డబ్బులు మరో ఉద్యోగి ఈ రకంగా ఎక్కడా మోసం చేయకుండా పోస్టల్ ఉద్యోగి బడుగు.మనోజ్ గోపీ వర్మను పోలీస్ కస్టడీకి తీసుకుని వాస్తవాలు బయటకు తీసుకొచ్చి అతని ద్వారా బాధితులు డబ్బులను వెనక్కి ఇప్పించాలని,చట్టపరంగా అతని శిక్షించాలని,ఆ రకంగా పోలీస్ యంత్రాంగం,న్యాయస్థానాలు మరియు జిల్లా కలెక్టర్ గారు ఇతర అధికార యంత్రాంగం పూనుకోవాలని డిమాండ్ చేశారు.సిరిపూడి పోస్టల్ బాధ్యతలకు న్యాయం జరిగేంత వరకు పోస్టల్ బాధితులా పోరాటకమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగిస్తామని,ఈ సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులు గౌరవ రెవెన్యూ, స్టాంపుల శాఖ మంత్రివర్యులు అనగాని. సత్యప్రసాద్ గారికి వినతిపత్రం అందజేసి ఆ దిశగా కూడా సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలని పోస్టల్ భాదితులు పోరాట కమిటీ సమావేశంలో నిర్ణయాలు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నగరం మండలం కార్యదర్శి కొప్పుల.గోపి,పోస్టల్ బాధితుల పోరాట కమిటీ సభ్యులు గోపి,కోటేశ్వరరావు,మల్లేశ్వరి,జ్యోతి, అంజలి తదితరులు పాల్గొన్నారు...

## తెలంగాణ ప్రభుత్వ కనీస వేతనాల మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ కి ఘన స్వాగతం పలికిన ఐఎన్టియుసి శ్రేణులు.....



రామగుండం **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** గురువారం బి జనక్ ప్రసాద్ తెలంగాణ ప్రభుత్వ కనీస వేతనాల మండలి చైర్మన్ గా, నియములై మొదటి సారిగా గోదావరిఖని విచ్చేసిన సందర్భంగా వారిని బి పవర్ హౌస్ వద్ద ఘన స్వాగతం పలికిన ఐఎన్టియుసి శ్రేణులు. అంతరం 200 కార్లతో భారీ ర్యాలీగా సాగి గోదావరిఖని మున్సిపల్ ఆఫీస్ వద్ద డా: బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతరం గోదావరిఖని ప్రధాన చౌరస్తా యందు జాతిపిత మహాత్మా గాంధీ కి పూల మాలతో నివాళులు అర్పించి, విలేకరులతో మాట్లాడుతూ. తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు , రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కృషి వల్ల రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కోసం పోరాడే ఒక కార్మిక నాయకున్ని రాష్ట్ర కనీస వేతన మండలి చైర్మన్ గా, నియమించినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతూ. రాష్ట్రంలో ఉన్న కోటి ఇరవై లక్షల కాంట్రాక్ట్ కార్మికులు వేతనాలు గత పది సంవత్సరాలుగా పెరగక ఇబ్బందిపడుతున్నారని, చైర్మన్ అయిన రెండవ రోజే అంతర్జాతీయ కార్మిక సంస్థ తో మాట్లాడి, శాస్త్రీయ పరంగా ఎలా ఐతే వేతనాలు పెరిగితే బాగుంటుందని చర్చించామని, త్వరలోనే కార్మికులను ఆమోదయోగ్యమైన వేతన సవరణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహా రెడ్డి , సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి , జనరల్ సెక్రెటరీ లక్ష్మీపతి గౌడ్ , జనరల్ సెక్రెటరీ అక్రం , జిల్లా అధ్యక్షులు దాస్ , సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంఛార్జి వికాస్ కుమార్ యాదవ్ , సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ ,అర్జీ - వైస్ ప్రెసిడెంట్ సదానందం ,అర్జీ -2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి ,ఐఎన్టియుసి నాయకులు ఆరేపల్లి శ్రీనివాస్ , గడ్డం కృష్ణ , లింగమూర్తి ,ప్రభాకర్ , తిరుపతి రెడ్డి , శ్రీనివాస్ , దశరదం ,నాగరాజు , ఆంజనేయులు , పాల్ , నవీన్ , నాయిం, సత్యనారయణ పాల్గొన్నారు.

## వరద బాధితుల కూరగాయలు పక్కదారి మళ్లించిన సివిల్ సప్లై అధికారులు. అడ్డుకున్న జనసేన మండల అధ్యక్షుడు ఆదినారాయణ గణేశుల



వేలేరుపాడు ఆగస్టు 31 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం రెవెన్యూ అధికారులకు పట్టించిన జనసేన,బీజేపీ నాయకులు. వేలేరుపాడు:మండల కేంద్రంలో వరద బాధితుల కోసం ప్రభుత్వం కేటాయించిన కూరగాయలను సివిల్ సప్లై అధికారులు కాసులకు కక్కుర్తిపడి పక్కదారి పట్టించిన వైనం వేలేరుపాడు మండలంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే వేలేరుపాడు లో గత కొద్ది రోజుల క్రితం నుండి పెద్దవాగు ప్రాజెక్ట్,మరియు గోదావరి వరదల కారణంగా సర్వం కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం కూరగాయలు పంపిణీ చేస్తుంది.దీన్ని అదునుగా తీసుకొని కొందరు అధికారులు బుధవారం నాడు శివకాశి పురం గ్రామంలో ఉన్న ఆశ్రమ పాఠశాల నుండి సాయంత్రం నాలుగు గంటల సమయంలో "బడదోస్తి"వాహనంలో 40 బస్తాల



ఉల్లిపాయలు,31 బస్తాల బంగాళా దుంపలు తీసుకుని బయటకి వెళ్ళింది. ఇది గమనించిన జనసేన నాయకుడు దేవిరెడ్డి సుధాకర్ మండల అధ్యక్షులు ఆదినారాయణ కి సమాచారం ఇవ్వగా బిజెపి అధ్యక్షుడు ములకల్లపల్లి నరసింహరావు, జనసేన ప్రధాన కార్యదర్శులు కొవ్వల క్రాంతి కుమార్,బంధం వీరాస్వామి లను తీసుకొని వెహికల్ ను వెంబడించి మేడిపల్లి సచివాలయం వద్ద అడ్డుకున్నారు. ఆ వాహనం వద్ద సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ సురేంద్ర కుమార్,డీలర్లు నాయక్, నారాయణబాబు ఉన్నారు.మండల అధ్యక్షులు వారిని వివరణ కోరగా పొంతనలేని సమాధానాలు చెప్పారు.డ్రైవర్ రామును అడగగా చింతలపూడి తీసుకు వెళ్తున్నము అని చెప్పాడు.అధికారుల మాటలో నిజాలు ఎక్కడ కనిపించక పోవడంతో వరద బాధితులకు ఇవ్వాల్సిన కూరగాయలు పక్కదారి వెళ్తున్నాయి అని గ్రహించి స్థానిక ,లకు సమాచారం ఇవ్వగా వాహనాన్ని తీసుకొని రెవెన్యూ కార్యాలయానికి తీసుకు వచ్చి వారికి అప్పగించడం జరిగింది.

## పోస్టల్ బాధితుల సమస్యలు పరిష్కరించాలి పోస్టల్ ఉద్యోగి కాజేసిన 60 లక్షల రూపాయలను బాధితులకు చెల్లించాలి






రేపల్లె ఆగస్టు 31 జనం రిపోర్టర్ : సిరిపూడి పోస్టల్ బాధితుల పోరాటకమిటీ సమావేశం సిరిపూడి గ్రామసచివాలయం వద్ద నిర్వహించడం జరిగింది..సిరిపూడి పోస్ట్ ఆఫీస్ వద్దకి ఎంక్వయిరీ నిమిత్తం వచ్చినా నగరం ఎస్సై గారినీ బాధితులు తమకు న్యాయం చేయాలని మోసంచేసి కోర్టులో లొంగిపోయినా పోస్టల్ ఉద్యోగి ఒడుగు.గోపి మనోజ్ వర్మ నిందితుడిని పోలీస్ కస్టడీకి తీసుకుని మేము జమచేసుకున్నా డబ్బులు ఇప్పించాలని పోస్టల్ బాధితులా పోరాట కమిటీగా కోరటం జరిగిందిలి... ఈ సందర్భంగాలిసిపిఎం బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు,సిరిపూడి పోస్టల్ బాధితుల పోరాట కమిటీ గౌరవాధ్యక్షులు సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలం నుంచి ఎంతో నమ్మించి ఇక్కడ విధులు నిర్వహించిన పోస్టల్ ఉద్యోగి ఒడుగు.గోపి మనోజ్ వర్మ ఖాతాదారులా డబ్బులు జమచేయకుండా సుమారు 60లక్షలు పైగా మోసం చేసి నిన్న కోర్టు ముందు హాజరవడం జరిగింది.పేదలు కష్టపడి దాచుకొంటున్నా డబ్బులు మరో ఉద్యోగి ఈ రకంగా ఎక్కడా మోసం చేయకుండా పోస్టల్ ఉద్యోగి బడుగు.మనోజ్ గోపీ వర్మను పోలీస్ కస్టడీకి తీసుకుని వాస్తవాలు బయటకు తీసుకొచ్చి అతని ద్వారా బాధితులు డబ్బులను వెనక్కి ఇప్పించాలని,చట్టపరంగా అతని శిక్షించాలని,ఆ రకంగా పోలీస్ యంత్రాంగం,న్యాయస్థానాలు మరియు జిల్లా కలెక్టర్ గారు ఇతర అధికార యంత్రాంగం పూనుకోవాలని డిమాండ్ చేశారు.సిరిపూడి పోస్టల్ బాధ్యతలకు న్యాయం జరిగేంత వరకు పోస్టల్ బాధితులా పోరాటకమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగిస్తామని,ఈ సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులు గౌరవ రెవెన్యూ, స్టాంపుల శాఖ మంత్రివర్యులు అనగాని. సత్యప్రసాద్ గారికి వినతిపత్రం అందజేసి ఆ దిశగా కూడా సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలని పోస్టల్ భాదితులు పోరాట కమిటీ సమావేశంలో నిర్ణయాలు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నగరం మండలం కార్యదర్శి కొప్పుల.గోపి,పోస్టల్ బాధితుల పోరాట కమిటీ సభ్యులు గోపి,కోటేశ్వరరావు,మల్లేశ్వరి,జ్యోతి, అంజలి తదితరులు పాల్గొన్నారు...

## పెద్దపల్లి పట్టణంలో మున్సిపల్ కార్యాలయాన్ని ఆగస్టు నెలలో ప్రారంభించాలి....

-పెద్దపల్లి మున్సిపల్ సోంత ఆదాయం పెంపు దిశగా ప్రత్యేక చర్యలు...

-ఆగస్టు నెలలో 30 కోట్ల అభివృద్ధి పనులు గ్రౌండ్ చేయాలి....

-పెద్దపల్లి మున్సిపాలిటీ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం ఆగస్టు 31 జనం రిపోర్టర్ : పెద్దపల్లి పట్టణంలో నిర్మిస్తున్న నూతన మున్సిపల్ కార్యాలయాన్ని ఆగస్టు నెలలో ప్రారంభించాలని, ఆ దిశగా పెండింగ్ పనులు, గ్రీనరీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పెద్దపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటించి , పురపాలక కార్యాలయంలో పట్టణ అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు. ఎల్లమ్మ చెరువును పరిశీలించిన కలెక్టర్ మినీ ట్యాంక్ బండ్ ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద టాయిలెట్ల నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. మినీ ట్యాంక్ బండ్ లో బోటింగ్ నిర్వహణ కోసం అవసరమైన జెట్టి ని త్వరితగతిన తెప్పించాలని, మినీ ట్యాంక్ బండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం పురపాలక కార్యాలయంలో పెద్దపల్లి పట్టణ అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి మున్సిపాలిటీ సొంత ఆదాయ వనరులు పెంచుకునేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలో మున్సిపాలిటీ కి రావాల్సిన




అద్దెలను, ఆస్తి పన్ను, ఇతర పన్నులను పూర్తి స్థాయిలో వసూలు చేయాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న పురపాలక కార్యాలయాన్ని ఆగస్టు మాసంలో ప్రారంభించుకోవాలని, ఆ దిశగా పెండింగ్ పనులు, కార్యాలయ ఆవరణలో గార్డెనింగ్ , గ్రీనరీ పనులనూ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి పట్టణం వ్యాప్తంగా ఉన్న కుక్కలను పట్టుకొని రామగుండం లోని ఏబీసీ సెంటర్ కు తరలించాలని , అక్కడ కుక్కలకు పూర్తి స్థాయిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో కుక్కల కారణంగా ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్.ఐ.డి.సి) ద్వారా పెద్దపల్లి జిల్లాలో 30 కోట్ల రూపాయలతో రూపొందించిన అభివృద్ధి పనులను ఆగస్టు నెలలో గ్రౌండ్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణంలోని డంప్ యార్డ్ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి డిమాండ్




కాకినాడ జిల్లా, జగ్గంపేట, ఆగస్టు 31 జనం రిపోర్టర్ : జగ్గంపేట గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గురువారం నాడు జగ్గంపేట కాపు కళ్యాణ మండపం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ ప్రధానంగా జగ్గంపేట గ్రామంలో గత ప్రభుత్వంలో సుమారు రెండువేల మందికి ఇళ్ల స్థలాలు కేటాయించిన గాని, ఇంకా జగ్గంపేట గ్రామంలోనే సుమారు 500 మంది ఇళ్ల స్థలాలు రాని వారు ఉన్నారు. వీరందరూ కూడా అద్దె ఇళ్లల్లో ఉంటూ వేలకి వేలు అద్దె కట్టుకుంటూ జీవితం సాగిస్తున్నారని, అలాగే ఒక్కొక్క ఇంట్లో ఇద్దరు, ముగ్గురు కాపురాలు ఉంటూ చాలీచాలని జీవితం సాగిస్తున్నారని వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా ఒక్కొక్కరికి మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.తితక్షణమే ప్రభుత్వ అధికారులు, జగ్గంపేట శాసనసభ్యులు స్పదించి జగ్గంపేట గ్రామంలో కాపు కళ్యాణ మండపం, క్రిస్టియన్ కమ్యూనిటీ హాలు, స్టేడియం ప్రక్కన ఉన్న స్థలాన్ని వీరికి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు కొండా దుర్గారావు,జిల్లా సహాయ కార్యదర్శి కడితి సతీష్, జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు, నారాయణ మూర్తి, రైతు కూలీ సంఘం నాయకులు రామలింగేశ్వరరావు, దేశెట్టి సురేష్,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ అయ్యన్నపాత్రుడికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట, ఆగస్టు 31 జనం రిపోర్టర్ : గోకవరం మండలం గోకవరం నుండి తంటికొండ దేవస్థానం కొండపైకి 3 కోట్ల 75 లక్షల రూపాయలతో రోడ్డు శంకుస్థాపన చేసేందుకు జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ తో కలిసి జగ్గంపేట విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడికి జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘన స్వాగతం పలికారు. ముందుగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మహిళా కమిటీ కండువాలతో సత్కరించి స్వాగతం పలికారు. జగ్గంపేట ఎమ్మెల్యే నెహ్రూ ఇంటి వద్ద భోజనం చేసి టిడిపి శ్రేణులతో కలిసి గోకవరం బయలుదేరారు. ఈ



కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, మారిశెట్టి భద్రం, తోట గాంధీ, చదరం చంటిబాబు, అనుకుల శ్రీకాంత్, నీలం శ్రీను, అల్లు విజయకుమార్, పాఠం శెట్టి మురళీకృష్ణ, కుంచె తాతాజీ, దాపర్తి సీతారామయ్య, సూరిశెట్టి వెంకట శివ, భూసాల బాబురావు, యల్లమిల్లి సీఎం మంచి కంటి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు, మహిళా శక్తి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పొన్నూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పండుగ



పొన్నూరు ఆగస్టు 31 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో గురువారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పండుగ జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల వాగ్దానంలో భాగంగా ప్రతి పెన్షన్ లబ్ధిదారులకు గత ప్రభుత్వం కన్నా వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో గత నెల నుంచి పెన్షన్ లబ్ధిదారులకు వెయ్యి రూపాయల కలిపి నాలుగు వేల రూపాయలను ఇస్తున్నారు. గురువారం ఉదయం ఆరు గంటల నుండి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పండుగ కార్యక్రమం పొన్నూరు పట్టణంలో కొనసాగింది. ముందుగా పొన్నూరు మండలం ములుకుదురు గ్రామంలో పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పట్టణంలో పలు వార్డుల్లోపంపిణీ చేసి లబ్ధిదారులతో మాట్లాడారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వెయ్యి రూపాయలు అదనంగా ఇవ్వడంతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం, సంతోషం గా ఉన్నారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల పేర్కొన్నారు. అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాష్ట్రంలోని పేద వర్గాలను ఆదుకుంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ల మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న అర్హులైన లబ్ధిదారులందరకు కూటమి ప్రభుత్వంలో అన్ని విధాల సహాయ సహకారాలతో పాటు సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పొన్నూరు పట్టణంలోని తెదేపా శ్రేణులు, కూటమి శ్రేణులు, బిజెపి శ్రేణులు సంయుక్తంగా పాల్గొని సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందించారు. వెయ్యి రూపాయలు అదనంగా కూటమి ప్రభుత్వం పెన్షన్ ఇవ్వటంతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం వెల్లువిరిసి వారి కుటుంబాల్లో పండగ వాతావరణం నెలకొంది.

## జోరు వానలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పెన్షన్ల పంపిణీ





కాకినాడ జిల్లా ఆగస్టు 31 జనం రిపోర్టర్ : జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జోరు వానలో సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులతో కలిసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉదయం 6:30 కు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఉదయం ఐదు గంటల నుంచి 64 లక్షల 82,000 మందికి సచివాలయ సిబ్బంది టిడిపి నాయకులు, మంత్రులు ఎమ్మెల్యేలతో పెన్షన్ ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది అని నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో ప్రతి గ్రామంలో టిడిపి నాయకులు సచివాలయ సిబ్బంది. లబ్ధిదారుల ప్రతి ఇంటికి వెళ్లి ఇవాళ సాయంత్రం లోగా 96% పంపిణీ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టామని వృద్ధులు వితంతువులకు 4000 దివ్యాంగులకు 6000, దీర్ఘకాలిక లేదా క్రానిక్ జబ్బులు ఉన్నవారికి 10,000 నూటికి నూరు శాతం అంగవైకల్యం ఉన్నవారికి 15,000 రూపాయలు పెన్షన్లు అందిస్తున్నామని ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఈరోజు పేదల ముఖంలో చిరునవ్వులు చిందిస్తున్నాయంటే దానికి కారణం కూటమి ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ పథకం పెంచి వారినీ ఆదుకోవడమేనని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జగ్గంపేట ఎంపీడీవో, సర్పంచ్ బచ్చుల నాగరత్నం సుధీర్, పంచాయతీ కార్యదర్శి చిరంజీవి రాజు, కొండ్రోతు శ్రీను, వైబోగుల కొండబాబు యాదవ్, చేలికాని హరి గోపాల్, కోడూరి రమేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 7వ తేదీకి వాయిదా పడిన ఏపీ క్యాబినెట్ భేటీ

ఏపీ క్యాబినెట్ భేటీ 7వ తేదీకి వాయిదా పడింది. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం రేపు ఉదయం 11 గంటలకు జరగాల్సి ఉంది. దాన్ని 7వ తేదీకి వాయిదా వేస్తూ తాజాగా నిర్ణయం తీసుకున్నారు. క్యాబినెట్లో చర్చించాల్సిన ప్రతిపాదనలను 5వ తేదీ మధ్యాహ్నం 2 గంటల్లోగా సాధారణ పరిపాలన శాఖకు పంపాలని సీఎస్ నీరభ్కుమార్ వివిధ శాఖల కార్యదర్శులను ఆదేశించారు. కాగా, ఈ నెల 2వతేదీన జరగాల్సిన కేబినెట్ సమావేశం 7వ తేదీన జరుగుతుందని నూతనంగా జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. పలు కీలక బిల్లులకు ఆమోదం తెలిపే అవకాశాలున్నాయి.మరోవైపు చంద్రబాబు ఆగస్టు 1న శ్రీశైలం పర్యటనకు వెళతారు.. అలాగే శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం గుండుమలలో పింఛన్లు పంపిణీ చేయనున్నారు. వరుస పర్యటనల కారణంగానే కేబినెట్ భేటీని వాయిదా వేశారని తెలుస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగే ఈ మంత్రివర్గ సమావేశానికి సంబంధించి వివిధ శాఖల నుంచి ప్రతిపాదనలు పంపాలని కోరారు.

## సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ జైపూర్ కార్మికుల సమస్యల పరిష్కరించడంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుంది....

-ఎచ్ ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్...



రామగుండం ఆగస్టు 31 జనం రిపోర్టర్ : గత రెండు సంవత్సరాల నుంచి సింగరేణి యాజమాన్యం హెచ్ఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ ఆధ్వర్యంలో చర్చలు జరుగుతూనే ఉన్నాయి. డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ డైరెక్టర్ తో మీటింగ్ ఏర్పాటు చేయమని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఇప్పటివరకు యూనియన్లతో మీటింగ్ ఏర్పాటు చేయని సింగరేణి యాజమాన్యం. కార్మికుల వెల్ఫేర్ చూడవలసిన సింగరేణి ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదు. తక్షణమే మీటింగ్ ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం అని ఎచ్ ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ తెలిపారు. అలవెన్స్ ఎన్టీపీసీ లో ఇస్తున్నటువంటి అలవెన్స్ అమలు చేయాలి, వెంటనే ఎన్టీపీసీ జీతాలు ఇస్తారా...? జెన్కో జీతాలు ఇస్తారా...? డిసైడ్ చేయాలి. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టులో ఇప్పటివరకు ఏ జీతాలు ఇవ్వకుండా సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుంది ,డిమాండ్స్ నెరవేరని పక్షంలో ప్రభావిత గ్రామ ప్రజలను కలుపుకొని కరపత్రాలు పంచి, జరిగిన అన్యాయం గురించి చెప్పి ఉద్యమం చేపడుతామని హెచ్చరిస్తున్నాం. ఈఎస్ఐ ఆసుపత్రి వెంటనే నిర్మించాలి, తక్షణమే ఒక డిస్పెన్సరీ ఏర్పాటు చేసి కార్మికులకు అందుబాటులో ఉంచాలి,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వెంటనే స్థలం కేటాయించి ఆసుపత్రిలో ఆధునికమైన పద్ధతిలో నిర్మించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ , జక్కుల నారాయణ , జనరల్ సెక్రెటరీ విక్రమ్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రదీప్ రెడ్డి , కార్యదర్శి సాయి కృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ చిప్పకుర్తి సంపత్, ట్రెజరీ సత్యనారాయణ చారి , జాయింట్ సెక్రెటరీ అజార్, మల్లికా పాల్గొన్నారు.

## ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గా గోలివాడ ప్రసన్న కుమార్ నియామకం...



రామగుండం ఆగస్టు 31 జనం రిపోర్టర్ :గురువారం నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సునిల్ జాదవ్ హైదరాబాద్ పార్టీ కార్యాలయం నుండి గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ని ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గా నియమిస్తూ, నియమకపు ఉత్తర్వులను జారీచేశారు. ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ " నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గా నా నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ కి, రాష్ట్ర అధ్యక్షులు సునిల్ జాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, పెద్దపల్లి జిల్లాలో బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి కృషిచేస్తానని, పార్టీలో అన్ని కమిటీలను వీలైనంత త్వరగా పూర్తిచేస్తానని, ప్రజా సమస్యలపై ఎన్సీపీ పార్టీ తరపున ప్రభుత్వం పై పోరాడతామని అన్నారు. గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఎన్సీపీ పార్టీ జిల్లా అధ్యక్షునిగా నియమితులు కావడం పట్ల ఎన్సీపీ నాయకులు చల్లా ప్రవీణ్, సుంకె రాజు, గర్రెపెల్లి పరుశురాం, తాడిషెట్టి ప్రవీణ్, గడ్డం వెంకటేష్, సునిల్ , తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మీద హర్షం వ్యక్తం చేసిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులు గోరింత అప్పలరాజు.



కాకినాడ జిల్లా, జగ్గంపేట ఆగస్టు 31 జనం రిపోర్టర్ : ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై జస్టిస్ చంద్ర చూడు నాయకత్వంలో ఏడుగురు న్యాయమూర్తులు ఇచ్చినటువంటి సుప్రీంకోర్టు తీర్పు ఎంతో కాలం నుంచి ఎస్సీ ఎస్టీలలో కొన్ని కులాలకు అన్యాయం జరుగుతుందని అందరికీ తెలిసిన విషయమే. నేటికీ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు న్యాయబద్ధంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రాలో కొద్దీ తేడాతో మాల మాదిగలు సమానంగా ఉన్నప్పటికీ రిజర్వేషన్లు అందనటువంటి వర్గాలు కూడా ఉన్నాయి ఇకపై అందరికీ న్యాయం జరుగుతుందని సమాన అవకాశాలు అందరికీ వర్తిస్తాయని సోషలిస్ట్ జనతా కాంగ్రెస్ కూటమి రాష్ట్ర అధ్యక్షులు మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులు గోరింత అప్పలరాజు. అన్నారు ఎస్సీ ఎస్టీ వర్గీకరణ విషయంలో సహకరించినటువంటి వివిధ రాజకీయ పార్టీలకు, వివిధ ప్రజా సంఘాల నాయకులకు, వివిధ కుల సంఘాల నాయకులకు, విద్యార్థి సంఘాలకు మహిళా సంఘాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఎస్సీ ఎస్టీలంతా కలిసి రిజర్వేషన్లు ఐకమత్యంగా అమలు జరుపుకోవాలని ఉద్యమ పిలుపునిచ్చారు అంతేకాకుండా ముస్లింలకు బీసీలకు కూడా సమన్యాయం జరగాలని ఎవరికీ ఎంత వాటా అంత వాటా కల్పించాలని మాట్లాడడం జరిగింది.

## గోకవరం నుండి తంటికొండ దేవస్థానం కొండపైకి మూడు కోట్ల 75 లక్షలతో సిమెంట్ రోడ్డు కు శంకుస్థాపన చేసిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



తూర్పుగోదావరి జిల్లా, గోకవరం,ఆగస్టు 31 జనం రిపోర్టర్ : గోకవరం నుండి తంటికొండ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం కొండపైకి మూడు కోట్ల 75 లక్షల రూపాయల గ్రాంట్ తో సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముందుగా ఎరకల దిబ్బ వద్ద శంకుస్థాపన చేసి అక్కడ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తంటికొండ దేవస్థానం మాజీ చైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర ఇంటి వద్ద తేనెటి విందు స్వీకరించి తర్వాత ఘాట్ రోడ్డు వద్ద మరో శిలా పథకాన్ని ఆవిష్కరించి అనంతరం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి గారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ అని నిరూపించుకునేందుకు అప్పుడే ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రారంభించామని ఈ రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రోడ్లన్నీ కూడా మరమ్మతులు చేయించాలని ముఖ్యమంత్రి సంకల్పించాలని గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రోడ్లన్నీ కూడా చెరువులను తలపించాయని ఐదు సంవత్సరాలలో ఎక్కడైనా ఒక రోడ్డు వేశాడా అని ప్రశ్నించారు. జగ్గంపేట నియోజకవర్గంలో తొలి ప్రయత్నం లోనే వెంకటేశ్వర స్వామి వారికి మూడు కోట్ల 75 లక్షల రూపాయలతో దాదాపు నాలుగు కిలోమీటర్ల మేర రోడ్డుతో అభివృద్ధి పనులు ప్రారంభించిన జ్యోతుల నెహ్రూ ఎప్పుడు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసే వ్యక్తి అని అటువంటి వ్యక్తి పరిపాలనలో జగ్గంపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందని స్పీకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్య దొర, దాసరి తమన్న దొర, గోకవరం జడ్పిటిసి దాసరి రమేష్, మంగ రౌతు రామకృష్ణ, కన్నబాబు, అడపా భరత్, ఉంగరాల రాము, పాలూరి బోసు బాబు, తోట రవి, తోట గాంధీ, గోకవరం సర్పంచ్ కొమరం శ్రావణి, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, ఘాజింగం సత్తిబాబు ఎంపీపీలు, జడ్పిటిసిలు, తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి 2023- 24 వార్షిక సంవత్సరంలో వాస్తవ లాభాలను ప్రకటించి కార్మికులకు 35% వాటా చెల్లించాలి....

-గోదావరి లోయ బొగ్గు గనుకారుక సంఘం ఐఎఫ్ టియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు....

-గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి. ఈదునూరి రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసంపల్లి రాజేందర్...




రామగుండం **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :**గురువారం ఎనిమిదవ కాలనీలో గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ఐఎఫ్టియు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం పెల్లి రాజేందర్.పాల్గొని మాట్లాడుతూ.వార్షిక సంవత్సరం గడిచి నాలుగు నెలలు అవుతున్న 2023 -24 సంవత్సరం గాను సింగరేణిలో వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించకుండా. సింగరేణి యాజమాన్యం, కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తుందని వెంటనే కార్మికులకు వచ్చిన వాస్తవ లాభాల లో కార్మికులకు 35 శాతం వాటా చెల్లించాలని, సేఫ్టీ పేరిట రెడ్ కార్డ్, ఎల్లో కార్డ్ ల పేరుతో కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వీటిని వెనక్కి తీసుకోవాలని వారన్నారు. ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ మేరకు రేపటి నుండి అన్ని బావుల పైన గనిమేనేజర్ వినతి పత్రాలు, అన్ని జియం ఆఫీస్ లో ముందు నిరసన కార్యక్రమాలు , మెమోరండం లు ఇవ్వాలని నిర్ణయించామని వారన్నారు. సింగరేణి కార్మిక వర్గం ఈ కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు .ఈ కార్యక్రమంలో రామగుండం రీజీయన్ అధ్యక్షులు గుండేటి మల్లేశం, సంబోధి రాజేంద్రప్రసాద్, చింతల శేఖర్, బెక్కం రాజనర్సు, తిరుపతి ,మల్లయ్య, రాజేష్, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## రామడుగు తహశీల్దార్ గా వెంకటలక్ష్మి




రామడుగు,**ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** రామడుగు మండల నూతన తహశీల్దార్ గా ఆర్. వెంకటలక్ష్మి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ బత్తుల భాస్కర్ శంకరపట్నం బదిలీ అయ్యారు. రామడుగు మండలంలో బాధ్యతలు స్వీకరించిన నూతన తహసిల్దార్ వెంకటలక్ష్మి ని కార్యాలయ సిబ్బంది సాదరంగా ఆహ్వానించారు.

## ఎన్టిపిసి అయ్యప్ప దేవాలయ అభివృద్ధికి అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఎబివిపి చేయూత....



రామగుండం **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** ఎన్టిపిసి అయ్యప్ప దేవాలయం అభివృద్ధి కోసం అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆర్థిక చేయూతను అందించారు. ఈ మేరకు గురువారం ఎన్టిపిసి లోని పి టి ఎస్ లోని అయ్యప్ప దేవాలయంలో దేవాలయ గురుస్వామి రాంపల్లి వామన శర్మ , దేవాలయ ఇంచార్జ్ సంపత్ రావు లకు చెక్కు రూపంలో అందించారు. ఈ సందర్భంగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ నేషనల్ కౌన్సిల్ మెంబర్ చల్లా రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనగామ తిరుపతి ల చేతుల మీదుగా ఆలయ అభివృద్ధికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర, జాతీయ, జిల్లాలతో పాటు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వివిధ రకాలుగా అయ్యప్ప సేవకులుగా ఉంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఎబివిపి సభ్యులు వడ్డేపల్లి దినేష్ కుమార్, తుమ్మ సురేష్ కుమార్, పర్స రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు తీర్పు తో సంతోషం వ్యక్తం చేసిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి



ఏటూరు నాగారం **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** ఎమ్మెస్పీ మండల ఇన్చార్జి ఏంపల్లి శంకర్ మాదిగ మరియు ఆత్మకూరు లక్ష్మణ్ మాదిగ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఎస్సీల ఏ బి సి డి వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సుదీర్ఘ పోరాటం చేస్తున్న మాదిగల మరియు మాదిగ ఉపకులాల ఆకాంక్షను నెరవేర్చిన సుప్రీంకోర్టు ద్వారా సాధించుకోవడం జరిగిందని మారియ రిజర్వేషన్ పోరాట సమితి నాయకత్వం వావిలాల స్వామి మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ఈ సందర్భంగా విజయోత్సవ కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మొదటి తరం నాయకులు పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటంలో ఎన్నో కష్టాలు నష్టాలు, జాతి కోసం అరెస్టులు జైలు జీవితాలు గడపమని ఆ తరుణంలో ఎస్సీల వర్గీకరణ సుప్రీంకోర్టు ద్వారా పరిష్కారం దొరకడం గర్వకారంగా ఉందని వారన్నారు ఎమ్మార్పీఎస్ మొదటి తరం నాయకులు పాల్గొన్నారు వావిలాల నర్సింగరావు వావిలాల పోశయ్య వావిలాల చిన్న ఎల్లయ్య కర్ణ సత్యం వేంపల్లి లక్ష్మయ్య ఆదివాసి హక్కుల పోరాట సమితిబ్బ నాయకులు పోదాం కృష్ణ ప్రసాద్ రాష్ట్ర నాయకులు కొమరం ప్రభాకర్ పీస్ కోఆర్డినేటర్ కొట్టే రవి ఆదివాసి పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో 30 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటంలో కలిసి పనిచేశామని ఆ పోరాట ఫలితమే ఈరోజు మా ఆదివాసి తెగల కూడా ఎస్టీ ల వర్గీకరణ కూడా చేసుకోవచ్చని ఎమ్మార్పీఎస్ మందకృష్ణ వల్లనే మా వర్గాల్లో కూడా తగు న్యాయం జరుగుతుందని ఈ విషయము మాకు చాలా గర్వకారణంగా ఉందని వారు మాట్లాడారు వావిలాల సాంబశివరావు మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు అధ్యక్షులు పడదల సతీష్ మాదిగ ఏటూరునాగారం ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు ఎం పెల్లి జాషువా మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి వావిలాల జనార్దన్ మాదిగ కర్నే రమేష్ మాదిగ సీనియర్ నాయకులు పరికి మహేష్ మాదిగ కన్నాయిగూడెం మండల ఎంఎస్పి అధ్యక్షులు మండల సీనియర్ నాయకులు పరికి ప్రసాద్ మాదిగ కొండాయి గ్రామం సీనియర్ నాయకులు పరికి నరసింహారావు మాదిగ కర్ణ సంపత్ మాదిగ కోగిల సాంబయ్య మాదిగ కొయ్యల సమ్మయ్య మాదిగ పుల్లూరి నర్సయ్య మాదిగ నగర కంటి రాజబాబు మాదిగ మామిడి రాంబాబు మాదిగ మరియు తదితర నాయకులు

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన పురుమల్ల శ్రీనివాస్



చొప్పదండి, **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** గురువారం రోజున కరీంనగర్ రూరల్ మండలంలోని పలు గ్రామాలు దుర్శేడ్,నల్లగుంటపల్లి, బహదూర్ ఖాన్ పేట్, చమనపల్లి,చెర్లబుత్కూర్ మొదలగు గ్రామాలలో ఎస్డిఫ్ నిధుల ద్వారా ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్ మరియు హై మాస్ట్ లైట్స్ పనులకు భూమి పూజ చేసిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ రూరల్ మండల మరియు కొత్తపల్లి మండలం బ్లాక్ - కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, రూరల్ మండల అధ్యక్షులు కాంరెడ్డి రాంరెడ్డి, పలు గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర హరీష్ గౌడ్, విలసాగరం సంపత్ , బురుగు తిరుపతి గౌడ్, గంగయ్య గౌడ్, నారాయణ గౌడ్, మరియు సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 7న. హైదరాబాద్ రవీంద్రభారతిలో లో రాష్ట్ర స్థాయి “ప్రజా కళల పండుగ” ను విజయవంతం చేయండి....

-కళాకారులం కలుద్దాం -సమగ్ర సాంస్కృతిక విధానం కోరుదాం....

-ఖని లో కరపత్రం విడుదల చేసిన తెలంగాణ ప్రజానాట్య మండలి, అభ్యుదయ రచయితల సంఘం నాయకులు....




రామగుండం **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :**కళాకారులం కలుద్దాం -సమగ్ర సాంస్కృతిక విధానం కోరుదాం అనె నినాదం తో తెలంగాణ ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో ఆగస్టు 7న. హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే రాష్ట్ర స్థాయి ప్రజా కళల పండుగ లో ఈ ప్రాంతంలో ఉన్న కళాకారులందరు పాల్గొని, జయప్రదం చేయాలని తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నం లక్ష్మి నారాయణ, అభ్యుదయ రచయితల సంఘం జాతీయ కార్యదర్శి వేల్పుల నారాయణ లు పేర్కొన్నారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రజా కళల పండుగ సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేసిన అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి లతో కలిసి వారు మాట్లాడుతూ. కళ కళ కోసం కాదు ప్రజల కోసం మని, ప్రజల్లో నుండి వచ్చిన కళను ప్రజల కోసం , ప్రజా ప్రయోజనాల కోసం ప్రదర్శించాలన్న ధృడ సంకల్పంతో కళల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించడానికి, 1943 మే 25 న ముంబాయి నగరం లో ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ (ఇప్టా) గా ఆవిర్భవించిందని, నాటి నుంచి నేటి వరకు దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యలపై పాలక ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తో పాటు, తెలంగాణ లో రాష్ట్రం ఆవిర్భావం తర్వాత వివిధ కళారూపాల ద్వారా ఇప్టా అనుబంధ సంస్థ ప్రజానాట్య మండలి పేరుతో ఎంతో మంది కళాకారులను తయారు చేయడం లో కృషి చేసిందని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి నుండి వారసత్వంగా తెలంగాణా ప్రజానాట్య మండలి గా ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు. తెలంగాణ ప్రజానాట్య మండలి ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం, సాంస్కృతిక రంగ సమస్యల సాధన కోసం, సమగ్ర సాంస్కృతిక విధానం కావాలని నిరంతరం కళాకారుల పక్షాన నినదిస్తున్న సంస్థ తెలంగాణా ప్రజానాట్య మండలి అని వారు కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన లో జరిగిన ప్రతి పోరాటం లో ప్రజానాట్య మండలి కళాకారులు తమ ఆట, పాట, మాటలతో ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా పోరు యాత్ర ను నడిపి రాష్ట్ర సాధనలో ముందు భాగాన ఉందని వారు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కళాకారుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం కోసం హైదరాబాద్ నుంచి హన్మకొండ వరకు బస్ జాత నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా కళలను బతికించేందుకు, భవిష్యత్తు లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజల సమస్యల్ని కథలుగా, పాటలుగా కొత్త కళారూపాలను రూప కల్పన చేయడం కోసం ఆగస్టు 7న. హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే ప్రజా కళల పండుగ కార్యక్రమంలో ఈ ప్రాంతంలో ఉన్న కళాకారులందరు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాకారులు ఎజ్జ రాజయ్య, నూకల మొండి, రొంటాల లింగయ్య, సంబోదు కొంరయ్య, సిపిఐ ఏఐటియుసి నాయకులు మాటేటి శంకర్, సిరిసిల్ల మల్లేశ్, దాసరి శ్రీనివాస్ తో పాటు ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ కి పాలాభిషేకం




హసన్ పర్తి మండలం **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** హసన్ పర్తి మండల కేంద్రంలో వర్గీకరణ సమర్థిస్తూ సుప్రీంకోర్టు ధర్మాశాసనం తీర్పు వెలువడిన సందర్భంగా పెద్దఎత్తున ఆధ్వర్యంలో బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మందకృష్ణ మాదిగ కి పాలాభిషేకం చేశారు, అనంతరం బాణసంచాలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి నాయకుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోరాటం చేసి సాదించుకున్నామంటే అది ప్రజల దీవెనలు మరియు అన్ని రాజకీయ పార్టీల సహకారమని ఈ సందర్భంగా ఆరేపల్లి పవన్ మాదిగ, సీనియర్ నాయకుడు బోడ యుగంధర్, రాజారపు భిక్షపతి మాదిగ లు అన్నారు, ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు మేకల రమేష్ మాదిగ నిర్వహించారు, సమావేశంలో మాజీ సర్పంచ్ పుల్ల రవి, జన్ను రవీందర్, పుల్ల దుర్గారామ్, బొక్క కుమార్,మేకల హరిశంకర్, రేణుకుంట్ల దుర్గాప్రసాద్,సీనియర్ నాయకులు తాళ్ల రమేష్, మేకల రవీందర్, బొక్క సాంబరాజ్,నమిండ్ల సూర్యం, గొర్రె కిరణ్,జన్ను కిషన్, బోడ రమేష్, పుల్ల నరేష్, రెనుకుంట్ల తిరుపతి, మట్టెడ సురేందర్, గిన్నారపు రవీందర్, జన్ను సురేందర్, తాళ్ల మధు, మట్టెడ సుమన్, తాళ్ల ప్రేమ్, మట్టెడ శ్రీనాధ్, శనిగారపు రవీందర్, మాడుగుల నరేష్, ఇంజపెల్లి సుమన్, మట్టెడ రమేష్ లతో పాటు పాల్గొన్నారు

## నిండు గోదావరి బోటులో వెళ్లి... పింఛన్లు పంపిణీ



వి. ఆర్. పురం, **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :**అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని శబరి గోదావరి వరద ముంపు గ్రామాలైన శ్రీ రామగిరి , చొక్కనపల్లి, కొత్తూరు కల్తునూరు కొల్లూరు గొందూరు తదితర గ్రామాలలో రాజుపేట, జీడి గుప్ప సచివాలయ సిబ్బంది పింఛన్లు పంచడానికి ముంపు ప్రాంతాలకి వేకువ జామున గోదావరి వరదల ను సైతం బోటు ద్వారా దాటుకుంటూ వెళ్లి ఆయా గ్రామాలలోని పింఛను లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఇక్కడి నుండి పునరావాసం కాలానికి వెళ్లిన మరికొన్ని కుటుంబాలకు ఏలూరు జిల్లాలో నివాసం ఉండే ఇంటి వద్దకు వెళ్లి సచివాలయం సిబ్బంది పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సో దే రాము, సోయం స్వాతి ,పోసి బాబు, నుపా శ్రీరామ్, గుజ్జ దేవిడ్, ముత్యాల వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ సన్మాన కార్యక్రమం



చోపాదండి, **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** మండలంలోని జడ్పిహెచ్ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు బొద్దూరి రఘు కిషోర్ కి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి సిహెచ్ జనార్దన్ రావు హాజరై వారు మాట్లాడుతూ.... ఉపాధ్యాయులు అంకితభావంతో శుద్ధితో పనిచేయాలని అన్నారు.అలాగే పదవి విరమణ పొందుతున్న రవి కిషోర్ యొక్క సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పి శ్రీధర్,సన్మాన గ్రహీత బి.రఘు కిషోర్ దంపతులు ముఖ్య అతిథులు మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్, మాజీ మండల్ ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలక రవీందర్,మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వి రాజిరెడ్డి,పి మోహన్,శ్రీనివాసరావు,రమేష్,దామోదర్ రెడ్డి,ఉపాధ్యాయులు సముద్రాల అంజయ్య,శ్రీనివాస్,శ్రీ వాణి,సురేందర్,ఉమాదేవి,శారద మల్లికార్జున, హరికిషన్ శాంతికిరణ్ , మహిపాల్ రెడ్డి,సీఆర్పీలు సురేందర్, రమేష్ పాల్గొన్నారు.

## సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ చంద్ర సమస్త ఆధ్వర్యంలో రైతులకు పండ్ల మొక్కల పంపిణీ.



ఎటపాక **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** ఐటీసీ బంగారు భవిష్యత్తు వారి సహాయ సహకారాలతో సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో రైతులకు పండ్ల జాతి మరియు నీడ నిచ్చే మొక్కలు పంపిణీ.అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఐటీడీఏ పరిధిలోని మండలం లో ని గ్రామాన్ని క్లైమేట్ స్మార్ట్ విలేజ్ లాగా తీర్చి దిద్దలనే లక్ష్యం తో రైతులకు పండ్ల మొక్కలు మరియు నిడనిచ్చే మొక్కలూ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, ఎంపిడిఓ మురళీకృష్ణ, తహసిల్దార్ శేఖర్ ,ఫారెస్ట్ రేంజ్ వ్యవసాయ అధికారి రాబిన్ సుదర్శన్ పాల్గొన్నారు.గ్రామాల్ని క్లిమేట్ స్మార్ట్ విలేజ్ గా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా పండ్ల మొక్కలు మరియు స్థానిక జాతి మొక్కలను పంపిణీ చేసి జీవ వైవిధ్యంను పెంపొందించాలనే లక్ష్యంతో జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా కామన్ ల్యాండ్ లో స్థానిక జాతి మొక్కలు నాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకుని జీవ వైవిధ్యాన్ని పెంపొందించుకోవాలని రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటీసీ బంగారు భవిష్యత్తు మేనేజర్స్ జయప్రకాష్, సాగర్, సొసైటీ పర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కృష్ణ కిషోర్, ప్రాజెక్ట్ కో ఆర్డినెటర్స్ సతీష్,గణేష్,అరుణ్ కమ్యూనిటి ఆర్గనైజర్ బుద్దుల.నాగేశ్వరరావు, అబ్దుల్ రాజాక్ గ్రామ పెద్దలు రంబాల. నాగేశ్వరావు మరియు ఎంపీటీసీ పాయం. దేవి, జనసేన నాయకులు మొల.సతీష్,టిడిపి నాయకులు కణితి మధు, ఉండేటి వెంకన్న రైతులు పాల్గొన్నారు.

## ముత్యాలపల్లి సర్పంచ్ పల్లయ్య మృతి



మొగల్తూరు**ఆగస్టు 31 జనం రిపోర్టర్ :**మండలంలోని ముత్యాలపల్లి గ్రామ సర్పంచ్ కొపనాతి పల్లయ్య (65) గురువారం ఉదయం మృతి చెందారు. ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ హైరదాబాద్లోని ఒక ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇటీవలే స్వగ్రామం వచ్చి విశ్రాంతి తీసుకుంటూ గురువారం ఉదయం తుది శ్వాస విడిచారు. ఆయనకు ఇరువురు కుమార్తెలు కలరు. ఆక్వా సాగు చేసుకునే ఈయన పంచాయ తీ వార్డు సభ్యునిగా రాజకీయ ప్రస్థానం ప్రారంబించి నీటి సంఘ డైరక్టర్గా, బండి ముత్యాలమ్మ ఆలయ కమిటీ ట్రస్టుర్డు చైర్మన్గా పదవులు చేపట్టారు. ముత్యాలపల్లి గ్రామ సర్పంచ్గా వరుసగా రెండవ సారి సర్పంచ్గా గెలుపొంది గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు. పల్లయ్య మృతి సమాచారాన్ని తెలుసు కున్న వెంటనే స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, టీడీపీ ఇన్చార్జ్ రామరాజు, మండలంలోని పలు శా ఖల అధికారులు, గ్రామ పంచాయతీల సర్పంచ్లు, ఎంపీటీసీలు పల్లయ్య మృతదేహాన్ని దర్శించి నివా ళులర్పించారు.

## తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కారం.




మొగల్తూరు,**ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** ప్రతీ బిడ్డకు తల్లిపాలు అందించడమే శ్రేయస్కారం అని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సూచించారు. తల్లిపాలవారోత్సవాలు సందర్భంగా గురువారం మొగల్తూరు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద చేపట్టిన అవగాహనా ర్యాలీని ఆయన ప్రారంబించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోనే తల్లిపాలు తాగిస్తే ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. తల్లిపాలు వలన బిడ్డకు రోగ నిరోదక శక్తి పెరగడమే కాకుండా సంపూర్ణ పోషణ లబిస్తుందన్నారు. బిడ్డకు పాలు అందించడం ద్వారా తల్లికూడా ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు. తల్లి, బిడ్డ ఆరోగ్యం కోసం అంగన్వాడీ ఆరోగ్య సిబ్బంది కృషి చేయల న్నారు. ఈసందర్భంగా గర్భిణీలకు సామూహిక సీమంతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, టిడిపి, జనసేన మండల పార్టీల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, కొల్లాటి గోపి, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, సర్పంచ్ పడవల మేరీ, ఉప సర్పంచ్ బోనం నరసింహరావు, వార్డు సభ్యులు, సిడిపివో ఊర్మిళ, ఎంపీడీవో బాబ్జిరాజు, వైద్యురాలు లక్ష్మీ పార్వతి, స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, అంగన్వాడీ సూపర్వైజర్ లు, ఆయాలు పాల్గొన్నారు.

## మాటకు కట్టుబడి పెన్షన్ల పంపిణీ: నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా,నందిగామ,**ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** గతంలో మాట తప్పను అని ప్రగల్భాలు పలికిన వైఎస్ జగన్ వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు సమయం తీసుకున్నారని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ... మాటకు కట్టుబడి పెంచిన పెన్షన్లను అందజేస్తున్న ఘనత చంద్రబాబుదే అని చెప్పుకొచ్చారు.ప్రజల మధ్య పండగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పేదల కోసం పరితపిస్తున్న సీఎం చంద్రబాబు అని అన్నారు. లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం ప్రస్ఫుటంగా కనబడుతోందన్నారు. ఎన్టీఆర్ భరోసా చరిత్రలో నిలవబోతున్నదని తెలిపారు. వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు ప్రభుత్వం మనోధైర్యం కల్పిస్తోందన్నారు. 55 రోజుల్లో రెండోసారి పెన్షన్ పంపిణీతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. చంద్రబాబు వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో పరిపాలన బాగుందని ప్రజలు గ్రహించారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. వందకు వంద శాతం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. సంక్షేమం,అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.

## వేకువజాము నుంచి ప్రారంభమైన పింఛన్ల పంపిణి కార్యక్రమం.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,**ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** ఉదయం నుంచే ఎన్టీఆర్ సామాజిక భరోసా ఫింఛన్ల పంపిణి కార్యక్రమం ప్రారంభమైంది. ఎన్టీఆర్ జిల్లా,చందర్లపాడు, నందిగామ పట్టణం, రూరల్, కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది.ఉదయం 5 గంటల నుంచే నియోజకవర్గం అంతటా పింఛన్లు పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది.లబ్ధిదారుల ఇంటి వద్దనే ఎమ్మెల్యే, కూటమి శ్రేణులు, అధికారులు పింఛన్లు పంపిణీ చేస్తున్నారు.ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నందిగామ పట్టణం 20,7,9 వార్డులలో, నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు.

# సబితా ఇంద్ర రెడ్డిన పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి..!!

## నవబుపేట్ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు గణపురం శాంతి కుమార్..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** రంగారెడ్డి జిల్లా నైటు మైసూర్ మండలం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేశాడని బీఆర్టీయు రాష్ట్ర సెక్రటరీ విజయ్ కుమార్, మాజీ ఎంపిటిసి దయాకర్ రెడ్డి అన్నారు.గురువారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నవాబ్ పేట్ మండల బీఆర్ఎస్ నాయకులు అందరూ కలిసి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద మహిళ ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యల కారణంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పోలీసులు ముందస్తుగా బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినా కూడ బీఆర్ఎస్ నాయకులు అవేమి పట్టించుకోకుండా నిరసన కార్యక్రమం కొనసాగించి పార్టీ కార్యాలయం నుండి ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లారు.ఈ క్రమంలో పోలీసులకు బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా లోకాన్ని కించపరిచేలా సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశించి సీఎం హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటని,వెంటనే రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, లేదంటే ఇంకా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని చెప్పారు.సభా సంప్రదాయాలను తుంగలో తొకుతూ, ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరి గర్హనీయమని అన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతిపక్షంగా తాము కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం తప్పా అని ప్రశ్నిచ్చారు.విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పట్ల అసెంబ్లీ సాక్షిగా గొంతెత్తడమే ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పార్టీ చేసిన తప్పు అని నిలదీశారు. మందబలంతో కాంగ్రెస్ ప్రదర్శిస్తున్న దురహంకారాన్ని ప్రజలందరూ చూస్తున్నారని, కాంగ్రెస్ చేస్తున్న ఒకో తప్పును లెకబెడుతున్నారనే విషయాన్ని రేవంత్ సర్కార్ గుర్తుంచుకోవాలని చెప్పారు.ముమ్మాటికి ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆడబిడ్డలకు బహిరంగ క్షమాపణలు చెప్పాల్సిందేనని..అప్పటి వరకు విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సీఎం డౌన్ డౌన్,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క డౌన్ డౌన్ అంటూ బీఆర్ఎస్ నాయకులు నినదించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ చేవెళ్ల నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు శాంతకుమార్,బీఆర్ఎస్ లీగల్ సెల్ ఇంచార్జ్ మహేశ్వర్ రెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పురుషోత్తం,మాజీ సర్పంచ్ మాణిక్యరెడ్డి ,యూత్ లీడర్ శ్రీకాంత్, మండల సీనియర్ నాయకుడు ఎల్లిగౌస్, సంతోష్, రవీందర్, రాజు,రాములు,క్రాంతి కుమార్, అనంతయ్య, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉన్న గంటా సోమరాజు అనే వ్యక్తికి హాస్పటల్ కి వెళ్లి పెన్షన్ ఇప్పించిన కూటమి నాయకులు



టి .నరసాపురం **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలం బండి వారి గూడెం గ్రామపంచాయతీ సీతంపేట గ్రామానికి చెందిన గంట సోమరాజు అనారోగ్య కారణంతో కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్ ఐసి లో ఉన్నారు విషయం తెలుసుకున్న కూటమి నాయకులు హాస్పిటల్ కి వెళ్లి పెన్షన్ అందజేయడం జరిగింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పోలవరం శాసనసభ్యులు చిర్రీ బాలరాజు ఆదేశాల మేరకు ఈరోజు పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ప్రధాన కార్యదర్శి సాయిల వెంకటేశ్వరరావు తెలుగుదేశం నాయకులు కాసాని శ్రీహరి వాసిరెడ్డి రామ్మోహన్ రావు బలుసు గోపి నాలం కాశీ చౌరవ తీసుకొని గంటా సోమరాజు కుమారుడు గంట రాముకి ఫోన్ చేసి వారి నాన్నకి బాగోగులు తెలుసుకొని కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చి పెన్షన్ అందజేస్తాను తెలియజేశారు ఇందులో భాగంగా వెల్ఫేర్ అసిస్టెంట్ ఎస్ రవికుమార్ ఉద్యాన శాఖ సహాయకులు జి రమేష్ ని తీసుకొని జనసేన ప్రధాన కార్యదర్శి టీ.నర్సాపురం మండలం సాయిల వెంకటేశ్వరరావు సొంత ఖర్చులతో కాకినాడ వెళ్లి వారికి 6000 రూపాయలు పెన్షన్ అందజేశారు వాళ్ల కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు

# తల్లిపాలు బిడ్డకు ఆరోగ్య ప్రదాయిని.

### ఆగస్టు 1న ప్రారంభమైన ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు : జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,**ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** తల్లిపాలు బిడ్డకు ఆరోగ్య ప్రదాయిని అని.. బిడ్డకు తల్లిపాలను మించిన శ్రేయస్కరం మరొకటి లేదని పేర్కొంటూ గురువారం ప్రారంభమైన ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అన్నారు. గురువారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు (ఆగస్టు 1-7) ప్రారంభమైన సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. జి.సృజన మాట్లాడుతూ అంతరాలను పూరించి తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహిద్దాం.. ఇతివృత్తంతో ఈ ఏడాది ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుగుతున్నాయని వివరించారు. తల్లిపాల వారోత్సవాల ఔన్నత్యాన్ని తెలియజేయడం, తల్లిపాలు ఇవ్వడంలో అపోహలను తొలగించడం, క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశాలు ప్రత్యేక సెషన్లతో అవగాహన కల్పించడం, అంగన్వాడీ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాల నిర్వహణ, 2కే ర్యాలీలు, గృహ సందర్శనలు, ర్యాలీలు వంటివి ఈ వారోత్సవాల సందర్భంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలు జరుగుతాయన్నారు. ఆసుపత్రుల్లో బాలింతలకు, గర్భిణీలకు తల్లిపాలపై అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని.. తల్లిపాలలో రోగనిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు. తల్లిపాల విశిష్టతను చాటిచెప్పి, పుట్టిన నాటినుంచే చిన్నారులకు తల్లిపాలను అందించేలా మహిళలను చైతన్యవంతులుగా చేసేందుకు జిల్లా వ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిడ్డల శారీరక, మానసిక ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. తల్లిపాలలో పోషకాలు పిల్లల్ని అనారోగ్యాలు, ఇన్ఫెక్షన్ల బారినుంచి కాపాడతాయన్నారు. బిడ్డకు జన్మనిచ్చిన తల్లి శారీరక, మానసిక స్థితిని అర్థం చేసుకొని భర్త, కుటుంబ సభ్యులు ఆమెకు తోడుగా నిలవాలని కలెక్టర్ సృజన పిలుపునిచ్చారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిలో జరిగే ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు విజయవంతమయ్యేలా జిల్లా మహిళాభివృద్ధి, శుశు సంక్షేమ అధికారిణి జి.ఉమాదేవి కృషిచేస్తున్నారు. (డీఐపీఆర్వో, ఐ అండ్ పీఆర్, ఎన్టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,**ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** ఈనెల 15వ తేదీన విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై గురువారం రాష్ట్ర సచివాలయంలో ఆయన సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశానికి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ డాక్టర్ జి.సృజన, జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా, విజయవాడ మున్సిపల్ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర, విజయవాడ ఆర్డీవో బీహెచ్ భవానీ శంకర్ తదితరులు వర్చువల్ గా హాజరయ్యారు. ఈ వేడుకల నిర్వహణకు సంబంధించి ఆయా శాఖల పరంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మార్గనిర్దేశం చేశారు. అదే విధంగా అదేరోజు సాయంత్రం రాజ్ భవన్ లో జరగనున్న ఎట్ హోం కార్యక్రమానికి సంబంధించి కూడా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలపై శాఖల వారీగా ప్రత్యేక శకటాల ప్రదర్శన, ముఖ్యమైన భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరణ, వర్షాకాలం నేపథ్యంలో ప్రత్యేకంగా తీసుకోవాల్సిన చర్యలు, పోలీస్ బందోబస్తు తదితరాలపై సిఎస్ సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత వైభవంగా భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సృజన ఈ సందర్భంగా తెలిపారు. వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేయనున్నట్లు వివరించారు.

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి..!!

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఐఏఎస్..!!



వికారాబాద్ జిల్లా. **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** వికారాబాద్ జిల్లా పరిధిలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో గురువారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో చేపట్టాల్సిన వివిధ అంశాలపై ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆగస్టు 5వ తేదీ నుండి 9 వ తేదీ వరకు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చేపట్టే వివిధ అంశాలపై ముఖ్య కార్యదర్శి కలెక్టర్లకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం పై అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. జిల్లాలో ఐదు రోజులపాటు వివిధ అంశాలను రోజువారిగా చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించాలన్నారు.



స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాలతో సమావేశాలు నిర్వహించి అందరిని భాగస్వాములను చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్ఫరి ణామాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్వాడీలు, వసతి గృహాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్ స్టాప్ లో పారిశుద్ధ పనులను చేపట్టిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటిస్తూ మురుగు కాలువలు, నీరు నిలిచిన ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా అధికారులు కృషి చేయాలి అన్నారు. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ తగిన సంఖ్యలో వేసినట్లయితే దోమల వృద్ధిని నిరోధించవచ్చని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛదనం పచ్చదనం పై విద్యార్థులకు వ్యాసరచన, పద్య గేయాలు పోటీలు నిర్వహించి మొదటి, రెండవ బహుమతులను ఇచ్చి ప్రోత్సహించాలని కలెక్టర్ డిఇఓ కు సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టుకునేందుకు ప్రోత్సహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.వన మహోత్సవం కింద గ్రామపంచాయతీలు, పట్టణ ప్రాంతాలలో పెద్ద మొత్తంలో మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్ నిమిత్తం అనువైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు. ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటేందుకు ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున ఫలాలు ఇచ్చే మొక్కలు, మునగ , కరివేపాకు, మామిడి, ఉసిరి, దానిమ్మ తదితర ఇంటి అవసరాలకు ఉపయోగపడే మొక్కలను అందించాలని కలెక్టర్ తెలిపారు. కుక్కల బెడద ఉన్న ప్రాంతాలను గుర్తించి తీసుకోవాల్సిన జాగ్రత్తలకై చర్యలు చేపట్టలన్నారువీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సుధీర్, డిఆర్ డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిఎంహెచ్ఓ పల్వన్ కుమార్, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్ , పశు సంవర్ధక శాఖ అధికారి పూర్ణ చంద్ర రావు, ఆర్ అండ్ బి ఇంచార్జ్ ఇఇ శ్రీధర్ రెడ్డి, మెప్మా పిడి రవికుమార్, మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక కౌంటర్లలో సరసమైన ధరల్లో నాణ్యమైన సరుకులు

### -రైతు బజార్లు, పెద్ద సంస్థాగత రిటైల్ దుకాణాల్లోనూ అందుబాటు

### -జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి ఆదేశాలను అనుసరించి జిల్లాలో రైతుబజార్లు, పెద్ద సంస్థాగత రిటైల్ దుకాణాల్లో సరసమైన ధరల్లో నాణ్యమైన నిత్యావసర సరుకులు అందుబాటులో ఉన్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉషోదయ, మెట్రో, రిలయన్స్, డీమార్ట్ తదితర పెద్ద రిటైల్ దుకాణాల్లో ప్రత్యేక కౌంటర్ల ద్వారా సరసమైన ధరలకు నాణ్యమైన సరుకులు పొందొచ్చన్నారు. ప్రస్తుతం మార్కెట్లో కిలో కందిపప్పు (దేశవాళి) ధర రూ. 181 ఉండగా, ప్రత్యేక కౌంటర్లలో రూ. 150కే అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అదే విధంగా కిలో బియ్యం (స్టీమ్డ్-బీపీటీ/సోనామసూరి) ధర మార్కెట్లో రూ. 55.85 ఉండగా ప్రత్యేక కౌంటర్లలో రూ. 48కే అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కిలో బియ్యం (పచ్చి-బీపీటీ/సోనా మసూరి) రూ. 52.40 ఉండగా.. ప్రత్యేక కౌంటర్లలో రూ. 47కే లభిస్తుందని వివరించారు. అన్ని అమ్మకం కౌంటర్ల వద్ద సరుకుల నాణ్యతను టెక్నికల్ సిబ్బంది, తూకాన్ని లీగల్ మెట్రాలజీ సిబ్బంది తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ కౌంటర్లను సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ నిధి మీనా సూచించారు. (డీఐపీఆర్వో, ఐ అండ్ పీఆర్, ఎన్టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

# జడ్డంగి లో ఉపాధి హామీ పథకం కూలీలు నిరసన

### సమయానికి ఉపాధి హామీ వేతనాలు రాక గిరిజనులకు ఇక్కట్లు



రాజవొమ్మంగి, **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి పంచాయితీలో ఉపాధి హామీ కూలీలు గురువారం నిరసన వ్యక్తం చేశారు.గత 12 వారాల నుండి ఉపాధి హామీ కూలీలకు డబ్బులు చెల్లించకపోవడం పై ఆదివాసీ నాయకులు తెల్ల రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి హామీ పని చేసిన సమయానికి వేతనాలు రాక ఏజెన్సీ ఉపాధి కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు మొన్నటి వరకు కురిసిన ఎడతెరిపు వర్షాలకు కూలీ పనులు కూడా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటి కైన ప్రభుత్వం మా కూలీల భాదాలు పట్టించుకోకపోతే గ్రామ స్థాయిలో నిరసన కాస్త మండల కేంద్రంలో కూడా చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు తెల్ల రాంబాబు , గూడెం లక్ష్మి, బచ్చాల బేబి, మోడీద వెంకటేశ్వర్లు, తాటికొండ సత్యనారాయణ, గూడెం బంగార్రాజు,మొసర సత్తిబాబు, బచ్చల తాతబాబు, గాంధీ,దుర్గదేవి,సత్యవతి , తెల్ల ముసలమ్మ,సత్తిబాబు, పండ సత్య వేణి,తీగలా దుర్గ ప్రసాద్, కృష్ణ, గూడెం సత్తిబాబు,పి.లోవకుమార్, మళ్లీబాబు,తొంటా వెంకట రమణ,తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం రాజవొమ్మంగి ఎస్సీ పేటలో సంబరాలు




రాజవొమ్మంగి, **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో స్థానిక వాల్మీకి నగర్ లో గురువారం ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంపై ఎస్సీలు సంబరాలు జరుపుకున్నారు.మొదటిగా అంబేద్కర్,మందకృష్ణ మాదిగల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు కేక్ కటింగ్ నిర్వహించి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం వల్లే వర్గీకరణ సాధ్యమైందని గత 30 ఏళ్లుగా ఎందరో త్యాగాలకు ప్రతిగా నేడు వర్గీకరణ సాధ్యమైందని తెలిపారు ఈకార్యక్రమంలో ఎం ఎస్ పి( మహాజన సోషలిస్ట్ పార్టీ) ఉపాధ్యక్షుడు అయినవిల్లి యోహాను,ఎం ఆర్ పి ఎస్ కార్యకర్తలు పెద్దాడ నూకరాజు, అయినవిల్లి శివ,అడ్డాల ప్రశాంత్ కుమార్,వల్లూరి మధు,కాకాడ పెంటయ్య,సిహెచ్ రాజేశ్వరి, అయినవిల్లి రత్నం,మోర్తా అజ్జమ్మ, అయినవిల్లి లోవా ఏసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్ రెడ్డి సేవలు స్ఫూర్తిదాయకం



హసన్ పర్తి మండలం **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** ఉపాధ్యాయ వృత్తిని దైవంగా భావించి అనేక హోదాల్లో విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయుడు గొట్టె ముక్కుల గోపాల్ రెడ్డి సేవలు సహ ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమని ఉపాధ్యాయ సంఘం నాయకులు కర్ణాసాగర్ అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధి 65వ డివిజన్లోని ఎం టి ఆర్ గార్డెన్ లో హసన్పర్తి మండలంలోని సిద్దాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చిత్రలేఖన ఉపాధ్యాయుడిగా పనిచేసిన ఉద్యోగ విరమణ పొందిన గొట్టేముక్కుల గోపాల్ రెడ్డి కి గురువారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహచర ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘం నాయకులు గోపాల్ రెడ్డి దంపతులను సన్మానించారు. ఈ సన్మాన కూతురు, కుమారుడు సోలేటి ప్రణవి సంతోష్ రెడ్డి, శ్వేత వెంకట్ రెడ్డి సహచర ఉపాధ్యాయులు, బద్రి నారాయణ సతీష్ రెడ్డి వెంకటేష్ రెడ్డి శ్రీధర్ ఆచారి నర్సింగా చారి, రఘు, నగేష్, స్నేహితులు బంధువులు తదితరులు పాల్గొన్నారు

# సబితా ఇంద్ర రెడ్డిన పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి...!!

### చేవెళ్ల నియోజకవర్గం లోని యువజన అధ్యక్షుడు గణపురం శాంతి కుమార్..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబు పేరి మండల కేంద్రంలోని బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేశాడని బీఆర్టీయు రాష్ట్ర సెక్రటరీ విజయ్ కుమార్, మాజీ ఎంపిటిసి దయాకర్ రెడ్డిఅన్నారు.గురువారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నవాబ్ పేట్ మండల బీఆర్ఎస్ నాయకులు అందరూ కలిసి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద మహిళ ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యల కారణంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పోలీసులు ముందస్తుగా బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినా కూడ బీఆర్ఎస్ నాయకులు అవేమి పట్టించుకోకుండా నిరసన కార్యక్రమం కొనసాగించి పార్టీ కార్యాలయం నుండి ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లారు.ఈ క్రమంలో పోలీసులకు బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా లోకాన్ని కించపరిచేలా సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశించి సీఎం హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటని ,వెంటనే రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, లేదంటే ఇంకా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని చెప్పారు.సభా సంప్రదాయాలను తుంగలో తొకుతూ, ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరి గర్హనీయమని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతిపక్షంగా తాము కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం తప్పా అని ప్రశ్నిచ్చారు.విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పట్ల అసెంబ్లీ సాక్షిగా గొంతెత్తడమే ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పార్టీ చేసిన తప్పు అని నిలదీశారు.మందబలంతో కాంగ్రెస్ ప్రదర్శిస్తున్న దురహంకారాన్ని ప్రజలందరూ చూస్తున్నారని, కాంగ్రెస్ చేస్తున్న ఒకో తప్పును లెకబెడుతున్నారనే విషయాన్ని రేవంత్ సర్కార్ గుర్తుంచుకోవాలని చెప్పారు.ముమ్మాటికి ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆడబిడ్డలకు బహిరంగ క్షమాపణలు చెప్పాల్సిందేనని..అప్పటి వరకు విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సీఎం డౌన్ డౌన్,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క డౌన్ డౌన్ అంటూ బీఆర్ఎస్ నాయకులు నినదించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి జిల్లా సెక్రటరీశాంతకుమార్,బీఆర్ఎస్ లీగల్ సెల్ ఇంచార్జ్ మహేశ్వర్ రెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పురుషోత్తం,మాజీ సర్పంచ్ మాణిక్యరెడ్డి,యూత్ లీడర్ శ్రీకాంత్ గౌడ్,నాయకులు ఎల్ టి గౌస్, సంతోష్,రవీందర్,రాజు,రాములు,క్రాంతి కుమార్, అనంతయ్య,అనిల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.




# కుర్మ సంఘం ఆధ్వర్యంలో డైరెక్టర్ కొమురల్లికి ఘన సన్మానం



చొప్పదండి, **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** నామినేటెడ్ పదవుల్లో మా కురుమ కులస్థులకు అవకాశమివ్వడం మాకెంతో గర్వకారణంగా ఉన్నదని కురుమ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.చొప్పదండి జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా ఎన్నికైన కురుమ కులస్తుడు గోస్కుల కొమురెల్లికి గురువారం రోజున కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.అనంతరం సంఘ సభ్యులు మాట్లాడుతూ... .మార్కెట్ డైరెక్టర్ గా రైతులకు అందుబాటులో ఉంటూ రానున్న కాలంలో మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆశిస్తూ ప్రతి ఒక్కరు శుభాకాంక్షలు తెలియజేశారు.

**కార్యక్రమంలో డైరెక్టర్ కొమురల్లి మాట్లాడుతూ....**



సుమారు 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ కార్యకర్తగా పనిచేస్తున్నాను.కౌన్సిలర్ గా కంటెస్ట్ చేసి స్వల్ప మెజారితో ఓటమిని చవి చూసాను.నా కష్టాన్ని గుర్తించి మార్కెట్ డైరెక్టర్ గా నన్ను నియమించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే సత్యం, మండలధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య, కొట్టె అశోక్, మరియు మండల,పట్టణ కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.అలాగే నన్ను సన్మానించి నా వెంట నిలబడిన నా కురుమ కులస్థులకు రుణపడి ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో కురుమ యువజన సంఘం అధ్యక్షులు జిట్ట కుమార్, కురుమ సంఘం ఉపాధ్యక్షులు గుంటి రాజయ్య మరియు బైర తిరుపతి, బండారి బీరయ్య, బైర కనకయ్య, గుంటి సంపత్, అమరగొండ శ్రీనివాస్, నిట్టు శ్రీనివాస్, బండారి రాయుడు, బైర కుమార్, బైర ఓదెలు, కచ్చు శ్రీనివాస్, కురుమ కులస్తులు మరియు యువజన సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యే చిర్రిబాలరాజు స్వగ్రామం బర్రింకలపాడులో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు



జీలుగుమిల్లి **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు.. నియోజకవర్గంలోని ప్రతి మండలంలోని నాయకులు కార్యకర్తలు ఈ పెన్షన్ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.. అలాగే ఎమ్మెల్యే మాట్లాడుతూ అనుకున్న విధంగానే నాలుగు వేలు పెన్షన్ ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు కూటమి ప్రభుత్వం ఏదైతే ఉందో ఇచ్చిన హామీ నిలబెట్టుకుంది అని ఆయన అన్నారు తన చేతుల మీదుగా పెన్షన్ ఇవ్వడం స్వగ్రామంలో చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు ఏడు మండలాల్లో కూడా కూటమి నాయకులు కలిసి ఇంటికి వెళ్లి పెన్షన్ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు లబ్ధిదారులు మా గ్రామం లో ఎమ్మెల్యే చేతుల మీదుగా పెన్షన్ తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని గ్రామంలో ఉన్నటువంటి పెద్దలు వృద్ధులు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు

# ఉదయం 1 గ్లాసు తాగితే చాలు విపరీతమైన ప్రోటీన్ లభిస్తుంది



ఉదయం 1 గ్లాసు తాగితే చాలు విపరీతమైన ప్రోటీన్ లభిస్తుంది.. ఈ మధ్య కాలంలో మనలో చాలామంది ప్రోటీన్ లోపంతో బాధపడుతున్నారు ప్రోటీన్ లోపం ఉన్నప్పుడు నీరసం, అలసట, జీర్ణం వ్యవస్థలో సమస్యలు, రోగ నిరోధక వ్యవస్థ బలహీనపడటం, కండరాల నొప్పులు, కిడ్నీ సమస్యలు, జుట్టు అధికంగా రాలిపోవటం వంటి అనేక రకాల సమస్యలు వస్తూ ఉంటాయి. ఈ సమస్యలు రాకుండా ఉండాలంటే మన శరీరంలో ప్రోటీన్ కొరత లేకుండా చూసుకోవాలి. మార్కెట్లో ప్రోటీన్ పౌడర్ లలో చాలా రకాలు లభ్యమవుతాయి. అయితే అలా కాకుండా మన ఇంటిలో సహజసిద్ధంగా ప్రోటీన్ షేక్ తయారు చేసుకుని తీసుకుంటే మంచి ఫలితాలను పొందవచ్చు. ప్రోటీన్ షేక్ చాలా సులభంగా తయారుచేసుకోవచ్చు. ఒక బౌల్ లో చిన్న కప్పు సోయాబీన్స్ వేసి నీటిని కోసం రాత్రంతా నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం నానిన సోయాబీన్స్ నీటితో సహా మిక్సీ జార్ లో వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఈ మిశ్రమం నుండి సోయా పాలను సపరేట్ చేసుకోవాలి. ఆ తర్వాత మిక్సీ జార్ లో మూడు స్పూన్ల ఓట్స్., ఒక స్పూన్ గుమ్మడి గింజలు, ఒక స్పూన్ అవిసె గింజలు, పావు స్పూన్ దాల్చిన చెక్క పొడి వేయాలి. ఆ తర్వాత ఐదు బాదం పప్పులు, ఒక స్పూన్ పీనట్ బట్టర్, గింజలు తీసిన రెండు ఖర్జూరాలు, పావు స్పూన్ యాలకుల పొడి, ఒక గ్లాసు సోయా పాలు వేసుకుని మిక్సీ చేసుకుంటే ఎంతో ఆరోగ్యకరమైన రుచికరమైన ప్రోటీన్ షేక్ సిద్ధం అవుతుంది. ఈ ప్రోటీన్ షేప్ ని ప్రతిరోజు ఉదయం తీసుకుంటే ఎముకలు, కండరాలు బలంగా మారటమే కాకుండా అధిక బరువు సమస్య నుంచి బయటపడతారు. . ఈ ప్రోటీన్ షేక్ ని ఉదయం బ్రేక్ఫాస్ట్ సమయంలో తీసుకోవచ్చు. కిడ్నీల పనితీరు మెరుగుపడి కిడ్నీలకు ఎటువంటి సమస్య లేకుండా ఆరోగ్యంగా ఉంటాయి. అలసట., ఒత్తిడి వంటివి ఏమీ లేకుండా ఉంటాయి. ప్రోటీన్ లోపం అనేది లేకుండా ఉంటుంది. అధిక రక్తపోటు సమస్య ఉన్న వారికి నియంత్రణలో ఉంటుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగుపడి తీసుకున్న ఆహారం బాగా జీర్ణం అయ్యి గ్యాస్., కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి అన్ని రకాల సమస్యలు తొలగిపోతాయి. గమనిక:ఈ ఆర్టికల్ లో పేర్కొన్న అంశాలు, సూచనలు కేవలం మీకు అవగాహన కల్పించడం కోసమేనని గమనించగలరు. వీటిని వైద్య సలహాగా భావించకూడదు.





# విద్యార్థులుకు సంపూర్ణ సౌకర్యాలు, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలి

**వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** గురువారం రామడుగు మండలం చిప్ప కుర్తి, వెంకట్రావు పల్లి గ్రామాలలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను పరిశీలించడంతో పాటు మొక్కలను నాటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సౌకర్యాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులు చదువుకు నేందుకు వీలుగా సంపూర్ణ సౌకర్యాలను కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాల్లో ఎక్కడ చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు గాని లేకుండా చూసుకోవాలని. తరగతి గదిలో గాలి వెలుతురు బాగా ఉండాలని, అవసరమైన గదులలో అదనంగా లైట్లను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పాఠశాలలో గ్రంథాలయం, తరగతి గదులలోని విద్యార్థులను పలకరిస్తూ, వారి పాఠాలను గురించి అడిగి తెలుసుకోవడంతో పాటు వారి పుస్తకాలలో నుండి పలు ప్రశ్నలను వేస్తూ వాటిని చదవడం, వ్రాయడంలో విద్యార్థులు ఎదుర్కొనే సందేహాలను కూడా నివృత్తి చేశారు. విద్యార్థులకు ఇంగ్లీష్ లో వ్రాయడం, చదవడంలో ఇబ్బందులు ఎదురు కాకుండా స్మార్ట్ ఫోన్ లో వర్డ్ వెబ్ లాంటి వాటిని వాడుకోవాలని సూచించారు. పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల తరగతి గదిని సందర్శించి అక్కడి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. అంతకుముందు రామడుగు రైతు వేదిక వద్ద గల నర్సరీని పరిశీలించి, చిప్పకుర్తి, వెంకట్రావ్ పల్లి గ్రామాలలో 75వ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను పరిశీలించడంతో పాటు మొక్కలను కూడా నాటారు మొక్కలను సంరక్షించే చర్యలను చేపట్టాలని సూచించారు. కేవలం పండ్ల మొక్కలను మాత్రమే కాకుండా వివిధ రకాల పూల మొక్కలను సైతం నాటాలన్నారు. అనంతరం గాయత్రి పంప్ హౌస్ ద్వారా జరిగే నీటి విడుదలను పరిశీలించి, స్టడీ టూర్ లకు వెళ్లే విద్యార్థలను ఆహ్వానించి వారికి నీటి పంపిణీ గురించిన విషయాలను తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, తహసీల్దార్ భాస్కర్, ఎంపిడిఓ రాజేశ్వరి, మండల విద్యాధికారి వేణు కుమార్, హెచ్.ఎమ్. పద్మజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సదయ్య,విజయలక్ష్మి,

**బాలుగు లక్ష్మీనివాసం,శోభారాణి ఉద్యోగ విరమణ సన్మాన సభ**



హసన్ పర్తి మండలం **ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** గ్రేటర్ వరంగల్ పరిధి మూడవ డివిజన్లోని కొత్తపేట శివారులో ఉన్న డిస్నీల్యాండ్ పాఠశాల లో ఘనంగా దయ్యాల సదయ్య విజయలక్ష్మి ,బలుగు లక్ష్మీనివాసం శోభారాణి, పదవి విరమణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు పదవి విరమణ పొందిన సదయ్య విజయలక్ష్మి, లక్ష్మీనివాసం శుభా రాణిలను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిస్నీల్యాండ్ హై స్కూల్ బోర్డు డైరెక్టర్లు, మల్లయ్య రాకేష్, భాను,దినేష్, చందర్, బంధుమిత్రులు స్నేహితులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# కూటమి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ బరోసా పెన్షన్లు పంపిణీ




రాజవొమ్మంగి,**ఆగస్టు 31 జనం రిపోర్టర్ :** అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో గురువారం ఎన్టీఆర్ బరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. మండలంలోని 19 పంచాయితీలో ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది ఉదయం 6గం.నుంచి పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు కూటమి నాయకులు,ప్రభుత్వ సిబ్బంది అర్హులైన పెన్షన్ దారుల ఇంటింటికీ తిరుగుతూ పెన్షన్లు పంపిణీ చేశారు అలాగే రాజవొమ్మంగి పంచాయితీలో జోరు వానలో తడుస్తూ పెన్షన్లు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు,జనసేన మండల అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు,జెడ్పీటీసీ వదుగుల జ్యోతి మాజీ సొసైటీ చైర్మన్ గణజాల తాతారావు దూసరపాము ఎంపీటీసీ నల్లా సత్తిబాబు,తెదేపా పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మందకృష్ణ మార్కు డిమాండ్!!




ఎస్సీ వర్గీకరణపై దేశ సర్వోన్నత న్యాయస్థానం చారిత్రాత్మక తీర్పు వెల్లడించింది. ఎస్సీల ఉప వర్గీకరణకు రాష్ట్రాలకు అవకాశం ఇవ్వాలని తమ తాజా తీర్పులో వెల్లడించింది ఎస్సీ వర్గీకరణ చెల్లుబాటుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం 6:1 నిష్పత్తితో ఈ తీర్పును వెలువరించింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. అవును విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం పేర్కొంది. ఈ సందర్భంగా స్పందించిన ఈజేఐ చంద్రచూడ్ వర్గీకరణతో ఆర్టికల్ 14లోని సమానత్వ హక్కుకు భంగం వాటిల్లదని.. వర్గీకరణ అనేది ఆర్టికల్ 341/2కి ఉల్లంఘన కాదని.. ఆర్టికల్ 15, 16లో వర్గీకరణ వ్యతిరేకించే అంశాలూ లేవని తెలిపారు. ఇదే సమయంలో దీనివల్ల ఎస్సీ, ఎస్టీలోని వెనుకబడిన ఉపకులాలకు లబ్ధి చేకూరుతుందని అభిప్రాయపడిందని తెలుస్తోంది! ఈ నేపథ్యంలోనే ఎస్సీల ఉప వర్గీకరణకు రాష్ట్రాలకు అవకాశం ఇవ్వాలని తెలుపుతూ ఎస్సీ, ఎస్టీల్లో క్రిమీలేయర్ ను గుర్తించడానికి రాష్ట్రాలు.. ఒక నిర్దిష్టమైన విధానాలు తీసుకురావాలని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ సుప్రీంకోర్టు తీర్పుతో మంద కృష్ణమాదిగ భావోద్వేగానికి గురయ్యారు. ఇందులో భాగంగా మీడియా ఎదుట కంటనీరు పెట్టుకున్న ఆయన.. తమ 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగిందంటూ వ్యాఖ్యానించారు. ఎస్సీ ఎస్టీ వర్గీకరణ ప్రక్రియ వేగవంతానికి ప్రధాని మోదీ చొరవ తీసుకున్నారని చెబుతూ అమిత్ షా, వెంకయ్యనాయుడు, కిషన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణ చేసేలా చూసిన చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలకూ మంద కృష్ణ ఓ డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా వర్గీకరణకు సంబంధించిన జీవోలు వచ్చిన తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని తెలిపారు. ఉద్యోగ నోటిఫికేషన్లు సరిచేసుకోవాల్సిన అవసరం ఉందని.. రీ-నోటిఫికేషన్లు ఇవ్వాలని కోరారు. అయితే ఈ విషయంలో ఇప్పటికే రేవంత్ ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మరోపక్క ఏపీలో చంద్రబాబు ఈ విషయంపై ఎలా రియాక్ట్ అవుతారనేది ఆసక్తిగా మారింది. ఇప్పటికే విడుదలైన మెగా డీఎస్సీ ఉద్యోగాల భర్తీ విషయంలో కూడా బాబు ఈ తీర్పుకు, మంద కృష్ణ డిమాండ్ కూ కట్టుబడతారా.. కట్టుబడి కొత్త నోటిఫికేషన్ ఇస్తారా.. లేక, తీర్పు వచ్చిన తర్వాత ఇచ్చే నోటిఫికేషన్స్ కి మాత్రమే దీన్ని అప్లై చేస్తారా అనేది వేచి చూడాలి. ఇక ఈ తీర్పు అనంతరం అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ, అటు బీఆరెస్స్ లతోపాటు టీడీపీ నుంచి కూడా క్రెడిట్ గేమ్ స్టార్ట్ అయ్యిందని చెబుతున్నారు. ఈ విషయంలో తమవల్లే ఇది సాధ్యమైందని అంటే.. తమ వల్లే అని చెప్పుకుం టున్నారని అంటున్నారు.

# డిప్యూటీ సీఎంగా పవన్ ప్రజా సేవలో మునిగి తేలుతున్నారు.



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్.. ఆ పేరుకి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. నటుడిగా, రాజకీయ నాయకుడిగా ఆయన ఎంతో మంది అభిమానుల మనస్సులు గెలుచుకున్నారు. ఇన్నాళ్లు నటుడిగా అలరించిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు రాజకీయ నాయకుడిగా కూడా దూసుకుపోతున్నాడు. డిప్యూటీ సీఎంగా పవన్ ప్రజా సేవలో మునిగి తేలుతున్నారు. మరోవైపు సినిమాలని పూర్తి చేసే పనిలో కూడా పడ్డట్టు తెలుస్తుంది. ప్రస్తుతం పవన్ కమిటైన ఆరు సినిమాలని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అనుకుంటున్నాడు. అవి పూర్తయ్యాక పూర్తిగా రాజకీయ జీవితానికి పరిమితం అవుతాడని అంటున్నారు.

అలా అనేసింది ఏంటి?

పవన్ కళ్యాణ్కి అబ్బాయిలలోనే కాదు, అమ్మాయిల్లోనూ అభిమానం ఉందని చాటి చెప్పారు కొందరు గర్ల్స్. తాను కూడా అబ్బాయిల్లా ప్రేమిస్తామని, అభిమానం చాటుకున్నారు. ఓ ఈవెంట్లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతున్నాడు. సినిమాల్లో, రాజకీయాల్లో, తన లైఫ్లో మనీ మ్యాటర్ గురించి ఆయన సీరియస్ గా స్పీచ్ ఇస్తున్నారు. విషయాన్ని అర్థమయ్యేలా చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అంతా ఆ మూడ్లో ఉన్నారు. ఇంతలో ఓ డిస్టర్బ్ చేసే అమ్మాయి వాయిస్ గట్టిగా వచ్చింది. అందులో ఆమె ఐ లవ్యూ చెప్పింది. డబ్బులు కలెక్ట్ చేసుకోండి, డబ్బులు కలెక్ట్ చేసుకోండి అని పవన్ చెబుతుండగానే వెనకాల నుంచి అమ్మాయి ఐ లవ్యూ సర్ అని ప్రపోజ్ చేసింది. ఆ దెబ్బకి స్పీచ్ ఆపేసి పవన్ ఆమె వంక చూశాడు. పైన ఉంది ఆ అమ్మాయి. ఆమెని కనిపెట్టిన పవన్ అన్నమాట మాత్రం టూ క్రేజీ. ఆమెని చూసిన పవన్.. నవ్వుతూ అమ్మాయిలు ఇలా రౌడీలా తయారైపోతే ఎలా అబ్బా అన్నాడు పవన్. అంతే దెబ్బకి ఆ ప్రాంగణం మొత్తం అరుపులతో దద్దరిల్లిపోయింది. నిజంగానే ఇది చాలా క్రేజీగా, ఇంట్రెస్టింగ్గా ఉంది. పవన్ ఫ్యాన్స్ ఇష్టపడేలా, చించుకునేలా ఈ వీడియో క్లిప్ ఉంది. ఇప్పుడు వైరల్ అవుతుంది. చాలా రోజుల క్రితం వీడియో ఇది. ఇప్పుడు వైరల్ అవుతూ పవన ఫ్యాన్స్ ని తెగ ఆకట్టుకుంటుంది. పవన్ కళ్యాణ్ హీరోగా మూడు సినిమాలు చేయాల్సి ఉంది. ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్, హరిహర వీరమల్లు సినిమాలు చేస్తున్నారు. ఇవి షూటింగ్ మధ్యలో ఉన్నాయి.

# అగ్గువ అగ్గువ.. రోడ్లపై కుప్పలుగా పోసి అమ్ముతున్న డ్రై ఫ్రూట్స్..



సాధారణంగా డ్రై ఫ్రూట్స్ శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తినడం వల్ల శరీరం శక్తివంతంగా మారి ఎలాంటి వ్యాధులు దరిచేరకుండా సహకరిస్తాయి. కాబట్టి డైలీ మన ఆహారంలో గుప్పెడు డ్రై ఫ్రూట్స్ ఉండేలా చూసుకోవాలి. అలాగే వీటిని ఫాస్టింగ్ టైం లో కూడా తీసుకోవచ్చు. ఇక త్వరలో శ్రావణ మాసం కూడా స్టార్ట్ కాబోతుంది. చాలామంది ఉపవాసంతో పాటు వెజ్కి ఎక్కువ ప్రిఫరెన్స్ ఇస్తారు. కాబట్టి ఈ మాసంలో డ్రై ఫ్రూట్కి భారీగా డిమాండ్ ఉంటుంది. కానీ అక్కడ మాత్రం డ్రై ఫ్రూట్స్ చాలా తక్కువ ధరలో అది కూడా రోడ్ల మీద కుప్పలు కుప్పలుగా పోసి అమ్ముతున్నారు. మరి అలా అమ్మే ప్లేస్ ఎక్కడ? ఏంటి అనే వివరాలు ఇప్పుడు మనం తెలుసుకుందాం.. గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్లో కలూపూర్ మార్కెట్ కూరగాయల మార్కెట్కు ప్రసిద్ధి గాంచింది. అంతే కాకుండా ఇక్కడ చిన్న, పెద్ద వ్యాపారులు రిటైల్, హెూల్ సేల్ ధరలకు డ్రై ఫ్రూట్స్ను కూడా విక్రయిస్తుంటారు. అయితే దాదాపు 35 ఏళ్లుగా ఉంటున్న ఈ మార్కెట్ అహ్మదాబాద్లో అతిపెద్ద డ్రైఫ్రూట్ మార్కెట్గా పరిగణించబడుతుంది. ఈ మార్కెట్లో వాల్ నట్స్, జీడిపప్పు, బాదం, అంజీర, పిస్తా వంటి వివిధ రకాల డ్రై ఫ్రూట్స్ సరసమైన ధరలకు లభిస్తున్నాయి. పండుగల సమయంలో బహుమతులు ఇవ్వడానికి డ్రైఫ్రూట్స్కు అందమైన గిఫ్ట్ ప్యాకింగ్ కూడా ఉంటాయి. ఈ మార్కెట్.. ఇతర మార్కెట్ల కంటే తక్కువ ధరకే అది కూడా హెూల్సేల్ రేట్లకే డ్రైఫ్రూట్సు అందిస్తుంది. కేవలం రూ. 500 నుంచి రేట్లు స్టార్ట్ అవుతుంది. దాదాపు 15 నుంచి 20 దుకాణాలు ఉన్నాయి. అందులో కొన్ని షాప్స్ అయితే తరతరాలుగా నడుస్తున్నాయి. ఇక్కడ ముఖ్యంగా జీడిపప్పు, బాదం బాగా ప్రాచుర్యం పొంది.. ఎక్కువగా అమ్ముడవుతాయి. రేట్లు తక్కువ ఉండడంతో ఎక్కడెక్కడినుంచో వచ్చి ప్రజలు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో డ్రై ఫ్రూట్స్ను కొనుగోలు చేస్తుంటారు.

# ఇళ్లు లేని వారికి కూడా ఉచిత గృహాలు..

-ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అనేది ఇళ్లు లేని వారికి ఉచితంగా ఇళ్లు పొందే పథకం.

-ప్రోగ్రామ్లో చేరడానికి గడువు ఎంత? ఎలాంటి పత్రాలు కావాలో మీకు తెలుసా?



ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన అనేది గ్రామీణ గృహాల కొరతను పరిష్క రించడానికి మరియు పేదలకు నాణ్యమైన గృహాలను మెరుగు పరచడానికి పేదరిక నిర్మూలన కార్యక్రమం కింద కేంద్ర ప్రభుత్వం యొక్క అత్యంత ముఖ్యమైన పథకం. గ్రామీణ ప్రజలు: ప్రధానమంత్రి గ్రామీణ గృహ నిర్మాణ పథకాన్ని 2016లో ప్రారంభించారు. గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మార్చేందుకు వారికి స్థిరమైన ఇళ్లు నిర్మించాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. దీని ప్రకారం లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించుకునేందుకు సబ్సిడీ అందజేయగా.. ఈ పథకం కింద అర్బన్, రూరల్ అనే 2 కేటగిరీలు ఉండగా.. 75 శాతం ఎస్సీ/ఎస్టీ లేదా మైనార్టీ జనాభాకే కావడం గమనార్హం. అదేవిధంగా, 10 ఇళ్లలో 7 మహిళలు వ్యక్తిగతంగా లేదా ఉమ్మడిగా స్వంతం చేసుకున్నారు. గ్రాంట్ మొత్తం: ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద వడ్డీ రేటు చాలా తక్కువ. ఆదాయాన్ని బట్టి సబ్సిడీ మొత్తం కూడా మారుతుంది. రుణాన్ని తిరిగి చెల్లించడానికి 20 సంవత్సరాల గ్రేస్ పీరియడ్ కూడా ఇవ్వబడుతుంది. ఈ పథకం కింద నిర్మించే ఇళ్లలో మరుగుదొడ్ల సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, తాగునీటి సౌకర్యం, ఎల్పిజీ సిలిండర్ తదితర సౌకర్యాలు ఉంటాయి. అయితే, ప్రధాన మంత్రి ఆవాస్ యోజనను పొందేందుకు కొన్ని షరతులు ఉన్నాయి. అర్హత: ముఖ్యంగా వార్షిక ఆదాయం రూ.3 లక్షల లోపు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలి. లబ్ధిదారుల్లో భర్త, భార్య మరియు అవివాహిత పిల్లలు కూడా ఉండవచ్చు. దరఖాస్తుదారు తప్పనిసరిగా భారత పౌరుడిగా ఉండాలి%%కనీసం 18 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి మరియు సంవత్సరానికి రూ.18 లక్షల కంటే తక్కువ కుటుంబ ఆదాయం కలిగి ఉండాలి. అంతకంటే ఎక్కువ ఆదాయం ఉన్నవారు ఈ పథకానికి అర్హులు కాదు అదేవిధంగా దరఖాస్తుదారు పేరు మీద ఇంతకు ముందు ఇల్లు ఉండకూడదు. ప్రభుత్వ ఉద్యోగాలు: దరఖాస్తుదారుడి కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉండకూడదు. ఈ పథకం కింద మొదటి విడత రూ.50 వేలు, రెండో విడత రూ.1.5 లక్షలు, చివరి విడత రూ.50 వేలు. గుర్తింపు కార్డు, చిరునామా మరియు ఆదాయ రుజువు మరియు ఆస్తి పత్రాలు వంటి పత్రాలు సమర్పించాలి. మీరు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన నుండి ప్రయోజనం పొందాలనుకుంటే, మీరు యొక్క అధికారిక వెబ్సైట్ - లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు. మీరు ఈ పథకం కోసం ఆఫ్లైన్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. రుణ సహాయం: ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 3 కోట్ల ఇళ్ల నిర్మాణానికి ఇటీవల మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ స్కీమ్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి గడువు మార్చి 31, 2023 కాగా, గడువు డిసెంబర్ 31, 2024 వరకు పొడిగించబడింది. మొత్తంమీద, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం అద్దె ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు శాశ్వత గృహాలను పొందేందుకు సహాయపడుతుంది. పట్టణ ఇళ్లలో రూ. 2.2 లక్షల కోట్లకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించగా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జూలై 23న తన 7వ బడ్జెట్లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) పథకంలో భాగంగా 3 కోట్ల ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చి సంతోషాన్ని పంచారు. అద్దెదారులు. త్వరితగతిన ఇళ్లను పూర్తి చేయడం, సకాలంలో కేటాయించడం, తరచుగా స్థలంలో తనిఖీలు చేయడం మరియు అవసరమైన సమయంలో నిధులు విడుదల చేయడం వంటివి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన విజయవంతం కావడానికి కారణాలు.

# ఇస్మాయిల్ హనియే అంత్యక్రియలు ..



టెహ్రాన్ : స్వతంత్ర పాలస్తీనా కోసం పోరాడుతున్న హమాస్ రాజకీయ విభాగం అధినేత ఇస్మాయిల్ హనియే అంత్యక్రియలను ఇరాన్లో గురువారం నిర్వహించారు. దోహాలో హనియే మృతదేహాన్ని ఖననం చేయడానికి ముందు ఇస్లామిక్ రిపబ్లిక్ సుప్రీం నేత అయాతుల్లా అలి ఖమేయి ప్రార్థనలు నిర్వహించారు. హనియే మృతికి సంతాపంగా ప్రజలు ర్యాలీగా గురువారం ఉదయం హనియే, పాలస్తీనా జెండాలు, పోస్టర్లతో రాజధాని సిటీ సెంటర్ నుండి టెహ్రాన్ యూనివర్శిటీకి చేరుకున్నట్లు మీడియా తెలిపింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్లో ఆయన నివాసముంటున్న భవనంపై బుధవారం తెల్లవారుజామున జరిగిన క్షిపణి దాడిలో హనియేతో పాటు అంగరక్షకుల్లో ఒకరు మరణించినట్లు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ బుధవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇజ్రాయిల్ హిజ్బుల్లా కమాండర్ ఫువాద్ షుక్ర్ లక్ష్యంగా లెబనాన్ రాజధాని బీరుట్పై దాడి జరిగిన కొద్ది గంటలకే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. హనియేపై దాడి ఘటనపై స్పందించేందుకు ఇజ్రాయిల్ నిరాకరించింది. హనియే మృతికి ప్రతీకారం తీర్చుకుంటామని ఇస్లామిక్ రిపబ్లిక్ సుప్రీం నేత అయాతుల్లా ప్రకటించారు. జియోనిస్టులు (ఇజ్రాయిల్) పిరికి, తీవ్రవాద చర్య పరిణామాలను త్వరలో చూస్తారని హెచ్చరించారు. ప్రతీకారం తీర్చుకుంటామని హమాస్ రాజకీయ విభాగం సభ్యులు ముసా అబు మర్జుక్ తెలిపారు. దాడుల తీవ్రతను తగ్గించాలని, కాల్పుల విరమణపై దృష్టి పెట్టాలని అంతర్జాతీయ సమాజం పిలుపునిచ్చింది. బీరుట్, టెహ్రాన్పై దాడులు ప్రమాదకరమైన తీవ్రతని సూచిస్తున్నాయని ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ పేర్కొన్నారు.

# కర్మఫలం అంటే తెలుసా..?

కర్మఫలం.. మనం చేసే కర్మల పరంగా మనకు లభించే ఫలితం. అది మంచిదైనా కావచ్చు లేదా చెడ్డదైనా కావచ్చు. ఇది రెండు విధాలుగా ఉంటుంది. పుణ్యఫలం, పాలఫలం. ఈ రెండూ భూమ్మీద జరగాలంటే ఖచ్చితంగా భౌతిక సూత్రాలననుసరించే జరగాలి. అకస్మాత్తుగా ప్రత్యక్షం కావు. అలాగే అవి అనుభవించాల్సిఉన్నప్పుడు ఉన్న పరిస్థితులు కూడా అనుకూలించాలి. ఉదాహరణకు ఒక కథ చీకటి కావస్తుండగా ప్రయాణికులతో పూర్తిగా నిండి , రద్దీగా ఉన్న ఒక బస్సు తన గమ్యస్థానానికి బయలుదేరింది. ఆ బస్సు ఒక అడవి గుండా ఘాట్ రోడ్డు పై ప్రయాణిస్తుండగా అకస్మత్తుగా వాతావరణం మారిపోయి భయంకరమైన ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వర్షం ప్రారంభమైంది. ప్రయాణికులందరు చూస్తుండగానే ఒక పిడుగుపాటు వల్ల బస్సుకు 50 అడుగుల దూరంలో ఒక చెట్టు పడిపోయింది. డ్రైవర్ చాకచక్యంతో బస్సును ఆపివేశాడు. ఆ చెట్టు మరో ప్రక్కకు ఉన్న లోయ వైపు విరిగిపడడం వల్ల వీరి మార్గానికి అడ్డు రాలేదు. కొద్దిసేపటి తరువాత మళ్లీ బస్సు బయలుదేరింది. ప్రయాణికులలో భయం ప్రారంభమైంది. ప్రయాణికులందరు ఊపిరి బిగపట్టుకుని కూర్చున్నారు. ఆ బస్సు రెండు కిలోమీటర్లు వెళ్లిందో లేదో మరో మలుపు వద్ద పిడుగు బస్సుకు 40 అడుగుల దూరంలోని చెట్టుపై పడింది. డ్రైవర్ ఈసారీ తెలివిగా ప్రమాదాన్ని తప్పించాడు. ఇలా మూడు సార్లు జరిగింది. మూడోసారి పిడుగు 30 అడుగుల దూరంలోనే పడింది. ఇక ఇప్పుడో, ఇంకాసేపటికో బస్సు మీద పిడుగు పడటం ఖాయమని ప్రయాణికులలో భయం తారాస్థాయికి చేరుకుంది. అరుపులు, ఏడుపులు ప్రారంభమయ్యాయి. ఆ బస్సులో వున్న ఒక పెద్దయన ఇలా అన్నాడు. "చూడండీ! మనందరిలో ఈ రోజు 'పిడుగు ద్వారా మరణం రాసిపెట్టి ఉన్న వ్యక్తి 'ఎవరో ఉన్నారు. అతని కర్మ మనకు చుట్టుకుని మనందరం కూడా అతనితో పాటు చావవలసి వస్తుంది. నేను చెప్పేది జాగ్రత్తగా వినండి. 'ఈ బస్సులో నుంచి ఒక్కొక్క ప్రయాణికుడు క్రిందికి దిగి, అదిగో ఎదురుగా ఉన్న ఆ చెట్టును ముట్టుకుని మళ్లీ బస్సులో వచ్చి కూర్చోండి. మరణం రాసిపెట్టి ఉన్న వ్యక్తి ఆ చెట్టును ముట్టుకోగానే పిడుగుపాటు తగిలి మరణిస్తాడు. మిగిలిన వాళ్లం క్షేమంగా వెళ్లవచ్చు. ఒక్కరి కోసం అందరు చస్తారో ? అందరి కోసం ఒక్కరు చస్తారో? ఆలోచించుకోండి' అన్నాడు. చివరకు అందరూ ఒప్పుకొని ఒక్కొక్కరుగా వెళ్లి ఆ చెట్టును ముట్టుకుని రావడానికి సిద్ధపడ్డారు. మొదట గా ఆ పెద్దమనిషే ధైర్యం చేసి భయపడుతూనే వెళ్లి ఆ చెట్టును ముట్టుకున్నాడు. ఏమీ జరగలేదు. అతడు ఊపిరి పీల్చుకుని క్షేమంగా వచ్చి బస్సులో కూర్చున్నాడు. ఇలా ఒక్కొక్కరు భయపడుతూనే వెళ్లి ఆ చెట్టును ముట్టుకుని వచ్చి కూర్చోసాగారు. చివరికి ఒకే ఒక ప్రయాణికుడు మిగిలాడు. ఇక మరణించేది అతడే అని అందరూ పూర్తిగా నిశ్చయమైపోయారు. చాలా మంది అతని వైపు అసహ్యంతో, కోపంతో చూడసాగారు. కొందరు జాలి పడుతూ చూడసాగారు. అతను కూడా చనిపోతానేమో అనే భయం పట్టుకొని బస్సు దిగి చెట్టును ముట్టుకోవడానికి నిరాకరించాడు. కాని, బస్సులోని ప్రయాణికులందరూ నీవల్ల మేమందరం మరణించాలా? వీల్లేదు. అంటూ అతన్ని దూషిస్తూ, బస్సు నుంచి బలవంతంగా క్రిందికి నెట్టారు. ఇక చేసేది లేక ఆ చివరి వ్యక్తి వెళ్లి చెట్టును ముట్టుకున్నాడు. భయంతో గట్టిగా కళ్ళు ముసుకొని దైవ ప్రార్థనలో మునిగిపోయాడు. వెంటనే భయంకరమైన మెరుపులతో పిడుగు వచ్చి తాకింది. తరువాత భయంకరమైన శబ్దం వచ్చింది.కానీ, పిడుగు వచ్చి కొట్టింది ఆ చివరి వ్యక్తిపై కాదు..! ఆ బస్సుపై. అవును.. బస్సుపై పిడుగు పడి అందులో వున్న ప్రయాణికులందరూ మరణించారు. నిజానికి ఈ చివరి వ్యక్తి ఆ బస్సులో ఉండడం వల్లనే, ఇంతవరకు ఆ బస్సుకు ప్రమాదం జరగలేదన్న సత్యాన్ని గ్రహించని మిగతా ప్రయాణీకులు, వారి స్వార్థం వల్ల, అందరూ మరణించడం జరిగింది. ఇంతసేపు అతను వారితో కలసి వుండడం వల్లనే, అతని పుణ్యఫలం, దీర్ఘాయుష్షు వారందరిని కాపాడింది. అదే ఎప్పుడైతే అతను బస్సును వీడాడో మరుక్షణం ఫలితం అనుభవించడానికి పరిస్థితులు అనుకూలంగా మారాయన్నమాట. అంతసేపు వారి పాపఫలాన్ని ఈ ఒక్కడి పుణ్యఫలం నిలువరించింది.

### "కర్మ ఫలం" అంటే ఇదే ..

ఈ కథలో లాగానే మనం జీవితంలో సాధించిన విజయాలలో కానీ, ఆపదల నుండి రక్షించబడిన సందర్భాలలో కానీ, ఆ క్రెడిటంతా మనదే అని అనుకుంటాము. కానీ, ఆ పుణ్యఫలం మన తల్లిదండ్రులది కావచ్చు, జీవిత భాగస్వామిది కావచ్చు, పిల్లలది కావచ్చు, తోబుట్టువులది కావచ్చు, మన క్రింద పని చేసే వారిది కావచ్చు, లేదా మన శ్రేయస్సును కోరే స్నేహితులది - బంధువులది కావచ్చు. మనం ఈ రోజు ఇలా ఉన్నామంటే అది మన ఒక్కరి కృషి ఫలితమే కాదు. ఎంతో మంది పుణ్య ఫలితం, ఆశీర్వాద బలం, వారు వారి అదృష్టాన్ని పంచడం కూడా కారణమై ఉండవచ్చు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com